సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
బుధవారం
08 మే
2024
12 పేజీలు
గుంటూరు పల్నాడు

# గుంటూరు పార్లమెంటు వైకాపా అభ్యర్థి కిలారుకు

# అసమ్మతి సెగ

- కాపుల్లోనూ కిలారు పై వ్యతిరేకత
- కిలారుకు ఓటమి తప్పదా
- దూరమవుతున్న ద్వితీయ శ్రేణి నేతలు

**గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం  వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య కు సొంత పార్టీ నేతల నుంచి అసమ్మతి సెగ ఘాటుగా ఒక ప్రక్క బలమైన తెదేపా అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఢీకొట్టలేక సతమతమవుతున్న కిలారుకు సొంత పార్టీలోని అసమతి సెగ ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దీంతో ఆయన ఒక దశలో పోటీ నుంచి తప్పుకుంటున్నారనే వార్తలు కూడా వచ్చాయి. 2019లో పొన్నూరు వైకాపా ఎమ్మెల్యేగా గెలిచిన కిలారు రోశయ్య కార్యకర్తలను, నాయకులను కలుపుకొని పూర్తిగా విఫలమయ్యారని ఆ పార్టీ నేతలు నుంచి వినవస్తోంది. నియోజకవర్గంలో అక్రమ దారులకు వత్తాసు పలికి, చేబ్రోలు మండలంలో పెద్ద ఎత్తున గ్రావెల్ మాఫియాను ప్రోత్సహించారనే తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. పార్టీ విధేయతతో ఉన్న కార్యకర్తలని పూర్తిగా విస్మరించారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. సొంత పార్టీ నేతలపై నే కేసులు పెట్టించడంతో అనేకమంది ఆయనకు దూరమై వైకాపా ఇంటి కొప్పుకే నిప్పు పెట్టిన పరిస్థితిని తీసుకొచ్చారు. ఈ పరిస్థితుల్లో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. కిలారు ను పొన్నూరు అసెంబ్లీ సీటు నుంచి తప్పించి గుంటూరు పార్లమెంటు టికెట్ అప్పగించారు. పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న వైకాపా అభ్యర్థులు కిలారుకు గుంటూరు పార్లమెంటు టికెట్ ఇవ్వటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయనపై వచ్చిన తీవ్ర అవినీతి ఆరోపణలు కూడా ఒక కారణంగా వైకాపా అభ్యర్థులు చూపిస్తున్నారు......**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** గుంటూరు పార్లమెంటు వైకాపా అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య కి ప్రస్తుత. ఎన్నికల్లో  పరిస్థితి ఏమాత్రం అనుకూలంగా లేనట్లు తెలుస్తోంది. ఒకపక్క తెదేపా అభ్యర్థులు తీవ్ర ఆరోపణలు చేస్తూ ప్రచారంలో దూసుకుపోతుండగా మరో ప్రక్క సొంత వైకాపా పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రచారానికి దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. గుంటూరు పార్లమెంటు పరిధిలోని పలువురు నేతలు ప్రచారానికి కూడా రావటం లేదని తెలుస్తోంది. దీని వెనుక తెదేపా వ్యూహమా! వైకాపా లోపమా అనే అనుమానం కలుగుతోంది. పలువురు ద్వితీయ శ్రేణి నాయకులను కిలారు కలుపుకొని పోవటం లేదని విమర్శలు వస్తున్నాయి. వైకాపా ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నేత , రావి వెంకటరమణ తో ఏర్పడ్డ విభేదాలు తారస్థాయికి చేరి చివరికి రావిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. రావిని సస్పెండ్ చేయటంలో కిలారు పాత్ర ఉందని రావి అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిలో పొన్నూరులో మంచి పట్టు ఉన్న రావి వెంకటరమణ ఇటీవల వైకాపాను  వీడి తెదేపాలో చేరారు. గుంటూరు పార్లమెంట్ నుంచి ఓడించేందుకు రావి వెంకటరమణ పార్లమెంటు పరిధిలో తెదేపా నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలాలు రోశయ్య చేసిన నిర్వాహకం చూసి వై కాపాలో చేరేందుకు పలువురు నేతలు జంకి పోతున్నట్లు సమాచారం. వైకాపాకు గుంటూరు  పార్లమెంటు పరిధిలో రాజకీయంగా నష్టం జరుగుతున్నా రోశయ్య అవేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. నిబద్ధత తో పార్టీని అంటిపెట్టుకొని పనిచేస్తున్న ద్వితీయ శ్రేణి నాయకులను ఈ ఎన్నికలలో సమన్వయంతో కలుపుకొని పోవటం లేదనే విమర్శలు కూడా వస్తున్నాయి. దీంతో కిలారు ఎదురుగా గాలి విస్తోందనీ ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు. .2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా పొన్నూరు  అభ్యర్థిగా చివరి నిమిషంలో టికెట్ దక్కించుకున్న రోశయ్య స్వల్ప మెజార్టీతో గెలిచి ఆ తరువాత కార్యకర్తలకు, ద్వితీయ శ్రేణి నాయకులకు, పూర్తిగా దూరమయ్యారని. విమర్శల పెద్ద ఎత్తున వినవస్తున్నాయి. కిలారు మామయ్య

మిగతా 3లో

## నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్‌కు

# ఎదురుగాలి..!

- చెప్పక సాగుతున్న అనిల్ యాదవ్ ప్రచారం
- ఇంకా నియోజకవర్గంపై పట్టు సాధించని వైనం
- మారని మాట తీరు
- నిరుత్సాహం వ్యక్తం చేస్తున్న ద్వితీయ శ్రేణి నాయకులు



నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం వైకాపా అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కు ఎదురుగాలి వీస్తోంది. ఈసారి ఆయనకు గట్టి దెబ్బ తగిలె అవకాశం ఉంది. పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ అభ్యర్థుల సహకారం అందినా ద్వితీయ శ్రేణి నాయకుల సహకారం సుఎల్ లేదని తెలుస్తోంది.

పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో
అనిల్ కుమార్ యాదవ్ మాట తీరుకు వైకాపా నేతలు కొందరు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు నుంచి నరసరావుపేటకు రావడంతో ఆయన

మిగతా 3లో

# నరసరావుపేటలో వైకాపా.ఎంఎల్ఏ అభ్యర్థి గోపిరెడ్డి ఎదురీత..!

**ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎవరికివారు యమునా తీరే**

**ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటమి భయం..!**



**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** పల్నాడు ప్రాంతానికి తలమానికంగా ఉండే నరసరావుపేటలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన వైసిపి అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి స్థానికంగా గడ్డు పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి గ్రామాలలో విభజించి పాలించు అనే సూత్రాన్ని పాటిస్తూ వర్గాలను ప్రోత్సహించడంతో అవి నేడు తలనొప్పిగా మారాయి. గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయిలోని నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల నుండి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో టిడిపిలో చేరికలే అందుకు నిదర్శనంగా చెప్పవచ్చు .గ్రామాలలో ఎవరికి వారే పెత్తందారులుగా ఊహించుకుంటూ తమకే పెత్తనం కావాలని అడ్డం తిరగడమే అందుకు సాక్షాలుగా చెప్పవచ్చు. నియోజకవర్గం లో రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా చేసిన గోపిరెడ్డికి స్థానికంగా వ్యతిరేకత బలంగా ఉండటం ,ప్రత్యర్థి గా బరిలో దిగుతున్న అరవింద బాబుకు అందరిని కలుపుకుపోయే

మిగతా 3లో

## అభివృద్ధి ప్రధాత మనోహర్ ని గెలిపించండి



తెనాలి, మేజర్ న్యూస్: అభివృద్ధి ప్రదాత అయిన కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ని గెలిపించాలని కొలకలూరు తెదేపా, జనసేన నాయకులు పేర్కొన్నారు.మంగళవారం రూరల్ మండలం కొలకలూరు గ్రామంలోని 1వ వార్డు బీసీ కాలనీలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసి నాదెండ్ల మనోహర్ ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించి కరపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత అయిన నాదెండ్ల మనోహర్ ని గెలిపించాలని గతంలో గ్రామంలో చూస్తే ఆయన చేసిన అభివృద్ధి కనపడుతుందని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో గ్రామ వైస్ ప్రెసిడెంట్ ధూళ్ల వెంకట్రామయ్య, తెదేపా నాయకులు కొలకలూరి క్రిష్,ఉన్నం రాంబాబు, ఆరంబాక నాగేశ్వరరావు, పంచాయతీ వార్డు మెంబర్ సొపాటి కోటేశ్వరి, సుద్దపల్లి కృష్ణ,జనసేన నాయకులు తోట నరేంద్ర,మల్లవరపు ఆనంద్, తుపాకుల గోపి పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్, జె.సి. విద్యార్థులకు స్కాలర్ షిప్ అందించిన నార్త్ సౌత్ ఫౌండేషన్




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: పేద విద్యార్థి ప్రతిభకు, ప్రోత్సాహకానికి ఉపకార వేతనాలు ఎంతగానో దోహదపడతాయని, నార్త్ సౌత్ ఫౌండేషన్(యూఎస్ ఏ) ద్వారా అర్హత కలిగిన 62 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున మొత్తం రూ.15,50,000 /- రూపాయల విలువ గలిగిన చెక్కులను తమ కళాశాల విద్యార్థులకు స్కాలర్ షిప్ రూపంలో అందించడం ఆనందదాయకం అని ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు.

మంగళవారం నాడు స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ విభాగాలకు చెందిన ప్రతిభ గల 62 మంది పేద విద్యార్థులకు కళాశాల యాజమాన్యం %డ% నార్త్ సౌత్ ఫౌండేషన్ ప్రతినిధుల చేతుల మీదుగాస్కాలర్ షిప్ లను అందించారు. 2023-24 విద్యా సంవత్సరంలో తొలి దశలో 44 మంది విద్యార్థులకు రెండవ దశలో 62 మంది విద్యార్థులకు మొత్తం 106 మంది విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి 25 వేలరూపాయల చొప్పున మొత్తం రూ.26.50 లక్షల స్కాలర్ షిప్ చెక్కులను అందించడం జరిగిందని నార్త్ సౌత్ ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా వచ్చిన ఆంధ్ర హాస్పిటల్ డైరెక్టర్ లయన్ డా: అచ్యుత బాబు మాట్లాడుతూ పేద విద్యార్థి ప్రతిభకు ఆర్థిక భారం సమస్య కాకూడదని, వారిని ప్రోత్సహించి వారి ఉన్నతే లక్ష్యంగా నార్త్ సౌత్ ఫౌండేషన్(యూ ఎస్ ఏ) ఆధ్వర్యంలో ఉపకారవేతనాల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న నార్త్ సౌత్ ఫౌండేషన్ విజయవాడ చాప్టర్ కో ఆర్డినేటర్ లయన్ సూరపనేని వెంకట రత్నం మాట్లాడుతూ భారతదేశం మొత్తంలో తమ ఫౌండేషన్ ద్వారా ఉపకారవేతనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, నార్త్ సౌత్ ఫౌండేషన్ ప్రతినిధులను దుశ్శాలువాలు కప్పి మెమొంటో అందజేసి సన్మానించారు. విద్యార్థులకు స్కాలర్ షిప్ లను అందించిన నార్త్ సౌత్ ఫౌండేషన్ యాజమాన్యానికి, ప్రతినిధులకు కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్, డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ %డ% అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మన్యంవిప్లవ వీరుడు అల్లూరికి ఘన నివాళులు



గుంటూరు మేజర్ న్యూస్: దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం(పిడిఎమ్ ), ప్రజాసంఘాలు మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సందర్భంగా దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పిడిఎం జిల్లా కన్వీనర్ దుగ్గిరాల సుధాకర్ అధ్యక్షతన నాజ్ సెంటర్ నందు గల అల్లూరి సీతారామరాజు విగ్ర హానికిపూలమా లలు వేసి ఘన నివాళులర్పించడం అయినది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ చెప్పండి బ్రిటిష్ సామ్రా జ్యవాదులకు వ్యతిరే కంగా జరిగిన భారత స్వాతంత్ర మహాసంగ్రామం లో అణిచివేతకు గురువు ఉన్నటువంటి గిరిజను లను సైతం కూడగట్టి సాంప్రదాయ ఆయుధాలతో తెల్ల దొరల ముష్కరులను తరిమి తరిమి కొట్టిన గొప్ప విప్లవ వీరుడని పేర్కొన్నారు. జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ స్వాతంత్ర సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ మన నల్లధర పాలకులు వాదులకు ఊడిగం చేస్తూ భారత పౌరులను మేధో బానిసత్వంలోకి నెడుతున్నారని, ఆయన పోరాటపటిమని స్ఫూర్తిగా తీసుకొని సామ్రాజ్య వాద భావజాలానికి వ్యతిరేకంగా పోరా డాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉందని పిలుపునిచ్చారు. బహుజన పొలిటికల్ సెంటర్ సమన్వయకర్త మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించినటు వంటి అల్లూరి సీతారామరాజు కుటుంబ సభ్యులు ఇప్పటికీ నివసించడానికి నివాసం లేక నిత్యం దారిద్ర్యాన్ని ఎదుర్కొంటూ ఉన్నా రని ఆవేదన చెందారు. స్వాతంత్ర ఉద్యమంలో త్యాగాలు చేసినటువంటి మహానుభావులకు నేటికి ప్రభుత్వం నుండి ఏ విధమైనటువంటి సహాయ సహకారాలు అందకపో వటం శోచనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులు అర్పించిన వారిలో భీమ్ భారత్ అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ దళిత ఉద్యమ వేదిక అధ్యక్షులు గంటా ప్రభుదాసు గంట శ్రీనివాస్ బహుజన డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షులు డెన్నిస్ రాయి ప్రముఖ న్యాయవాది సికాసురేష్ ఆర్ పి ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య, యానాది డెవలప్మెంట్ అధ్యక్షులు బాపట్ల ఏసుబాబు భీమ్ భారత్ నాయకులు దొడ్డా రాజేంద్రప్రసాద్ ఆర్పిఐ నాయకులు వి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఎన్డీఏ కూటమితోనే దేశానికి, రాష్ట్రానికి అభివృద్ధి



తాడికొండ, మేజర్ న్యూస్ : తాడికొండ నియోజ కవర్గం పరిధిలోని తాడికొండ మండలం గరికపా డు గ్రామంలో ఎన్డీఏ కూటమి గుంటూరు పార్లమెం టు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ గెలుపు కొరకు ప్రచారం నిర్వహిస్తున్న తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య, తాడికొండ మండల నాయకులు ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజ కవర్గం కన్వీనర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని జగన్మోహన్ రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నార న్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము స్టిక్కర్లు వేసుకొని ప్రచారం చేసుకుంద న్నారు. పేద ప్రజల కోసం కేంద్రం సహాయం చేసిన 25 లక్షల ప్రధానమంత్రి ఆవాస్ యోజన మార్చి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారు అని అన్నారు. బడికి వెళ్లే చిన్నపిల్లలకు ప్రధానమంత్రి పోషణ నిధులను జగనన్న గోరుముద్దుగా మార్చి పిల్లలను మోసం చేస్తున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో ఇచ్చాపురం నుండి హిందూపురం వరకు వైకాపా ప్రజా ప్రతినిధులు అనుచరులు బినామీలు సహకారంతో విచ్చలవిడిగా ఇసుక మాఫియా పెట్రేగిపోతుంది రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యపడుతుందని తెలియ జేశారు. నేషనల్ క్రైమ్ స్టేటస్ స్టిక్ ఏజెన్సీ 2022 నివేదిక ప్రకారం మహిళల ఆత్మగౌరానికి భంగం కలిగించే సంఘటనలు ఆంధ్రప్రదేశ్లో అత్యధికంగా ఉన్నాయి అని తెలియజేసింది. వ్యభిచారం కోసం మహిళలు అక్రమ రవాణా జరుగుతున్న రాష్ట్రాల్లో ఏపీ మూడవ స్థానంలో ఉంది ఆంధ్రప్రదేశ్లో మహిళలపై నేరాల రేటు కూడా.96.2/ ఉంది రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలతో న్యాయస్థానాల నుండి 530 సార్లు ఈ రాష్ట్ర ప్రభుత్వమును అత్యున్నతమైనటువంటి న్యాయస్థానాలు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది అని తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం



తాడికొండ, మేజర్ న్యూస్ : ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సిపిఐ, సిపిఎం పార్టీ నాయకులు. మంగళవారం మండల లోని బండారుపల్లి, గరికపాడు, దామరపల్లి, ఫణిధరం, పొన్నెకల్లు, కంతేరు, రావెల, పాము లపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. కరపత్రాలను పంచారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్ కంకి కొడవలి గుర్తు, తాడికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంచాల సుశీల్ రాజా హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. మతోన్మాద పార్టీతో అంటగాగే పార్టీలను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.వి.వి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బైరం పట్నం రామకృష్ణ, తాడికొ ండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, మరియదాసు, శంకర్, సిపిఎం నాయకులు చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం 1,01,116/రూపాయలు



దుగ్గిరాల , మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి. 1,01,116 రూపాయలు అందజేసినట్లు ఆలయ ఈవో డి సి హెచ్ రెడ్డి మంగళవారం తెలిపారు. శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి పనుల నిమిత్తం చేబ్రోలు వాస్తవ్యులు చిన్నంశెట్టి పోతురాజు పార్వతి అమ్మవారికి. విరాళమును అందజేశారు. దాత చిన్నంశెట్టి పోతురాజు పార్వతి కుటుంబం నుఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి చిత్రపటం తో పాటు తీర్థప్రసాదములను అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డిసిహెచ్ రెడ్డి ,ఫౌండర్ ట్రస్ట్ దేవ భక్తుని రంగ ప్రసాద్ పూజారులు తారకనాథ్ సుబ్రమణ్యేశ్వర శర్మ ,మణి ప్రదీప్ తదితరులు. పాల్గొన్నారు .

# ప్రచార పిచ్చిలో జగన్ పాలన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారితో కలిసి గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు పొన్నూరు పట్టణంలో మంగళవారం పర్యటించారు. పట్టణంలో గల మున్సిపల్ ఆఫీస్ నుంచి ప్రారంభమైన పర్యటన షరాఫ్ బజార్, ఐలాండ్ సెంటర్, నిడుబ్రోలు, రైల్వే స్టేషన్ రోడ్డు, చేనేత కాలనీ మీదుగా పెమ్మసాని పర్యటన కొనసాగింది. పర్యటన ప్రారంభమైన కాసేపటికి వర్షం ప్రారంభం కాగా జోరుగా కురుస్తున్న వర్షంలోనూ నాయకులు తమ ప్రచారాన్ని కొనసాగించారు. వర్షాన్ని కూడా లెక్క చేయక ముందుకు సాగుతున్న ఆ ఇరువురు నాయకులను చూసేందుకు, పలకరించేందుకు ప్రజలు కూడా విరివిగా పర్యటనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐలాండ్ సెంటర్ కు పర్యటన చేరుకున్న అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ... పెమ్మసాని చంద్రశేఖర్ గారు: జగన్ ప్రభుత్వం ప్రజల మీదకు ల్యాండ్ టైటిలింగ్ చట్టం ప్రయోగిస్తుంది. ఈ చట్టం ద్వారా ప్రజల భూములు, పొలాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉంది. తొలుత పాస్ పుస్తకాల్లో ఫోటోలు, తర్వాత సర్వే రాళ్లపై ఫోటోలు, ఇప్పుడు ఏకంగా ప్రజల ఆస్తుల దస్తావేజులు ప్రభుత్వం వద్ద ఉంచమంటున్నారు. జగన్ మూడు రాజధానులు నిర్మించారట! మరి అది ఎంతమందికి కనిపించిందో తెలియదు. గుంటూరు యావత్ ప్రజానీకం అమరావతిని రాజధానిగా చేయాలని అడుగుతుంటే మాత్రం ఆ జగన్ గారికి వినిపించడంలేదు. 33 వేల ఎకరాలను రైతులు ప్రభుత్వం చేతిలో పెడితే అక్కడ రాజధాని నిర్మించడం ఈ జగన్ కు చేతకాలేదు. నలుగురు కడుపునిండా అన్నం తినే అన్నా క్యాంటీన్లను రద్దు చేసిన ఈ జగన్ తనను తాను ప్రజాపక్షపాతి అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. జగన్ కు కక్ష, ఈర్ష్య తప్ప అభివృద్ధికి అర్థం తెలియదు. పొన్నూరు నియోజకవర్గంలోని 700 ఎకరాల్లో 200 అడుగుల అక్రమ తవ్వకాలు తప్ప ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపించడం లేదు. నియోజకవర్గంలో అన్ని సమస్యలపై అవగాహన పరిష్కారానికి మార్గాలు తెలిసిన నాయకుడు నరేంద్ర గారు అందుబాటులో ఉన్నారు. అభివృద్ధి గురించి ఆలోచించే నరేంద్ర గారు, నేను కావాలో, ఒక్క ఛాన్స్ పేరుతో అరాచకాన్ని సృష్టిస్తున్న వైసిపి నాయకులు కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలి. రాష్ట్రాన్ని, దేశాన్ని గాడిన పెట్టేందుకు అబ్దుల్ కలాం వంటి వ్యక్తిని రాష్ట్రపతిని చేసిన




ఘనత టిడిపిది అయితే అబ్దుల్ సలాం వంటి వ్యక్తి కుటుంబం నిర్దాక్షిణ్యంగా ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం. రంజాన్ తోఫా, మసీదుల మరమ్మతులకు నిధులు, వంటి సంక్షేమాలతో ముస్లింలను అప్పటి టిడిపి ప్రభుత్వం ఆదుకుంది. ఈ ఐదేళ్ల ప్రభుత్వంలో జగన్ ముస్లింలకు ఏం చేశారో ప్రకటించాలి. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర స్థాయిలో పనులు జరగాలంటే ఢిల్లీ నాయకుల మద్దతు కచ్చితంగా తీసుకోవాలి. ఆ ప్రయత్నంలో భాగంగా జరిగిందే కూటమి తప్ప ప్రజలకు ఇబ్బంది కలిగే అవకాశమే లేదు.

ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇమామ్, మౌసన్ లకు జీతాలు ఇచ్చినా, కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసినా, రాష్ట్రంలో అభివృద్ధి చేసినా టిడిపి ప్రభుత్వంలో మాత్రమే జరిగాయి. ఈ అరాచక పాలనకు, విధ్వంసక పరిపాలనకు అంతం పలుకుదాం. అంబటి రాంబాబు క్యారెక్టర్ ఏంటో ఆయన అల్లుడే చెప్తున్నారు. అలాంటి అంబటి వచ్చి క్రికెటర్ అంబటి రాయుడిని విమర్శిస్తున్నారు. పొన్నూరు ప్రజల, నగరాభివృద్ధిని కోరుకునే నాకు, పెమ్మసాని గారికి ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నాను. ఈ పర్యటనలో పొన్నూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు, బీసీ నాయకులు నిమ్మల శేషయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు అహ్మద్ ఖాన్ తదితర టిడిపి బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఓటు వేయటం పౌరుల బాధ్యత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఓటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పాల్గొని పౌరులు తమ బాధ్యతను నెరవేర్చాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) గుంటూరు, కృష్ణ జిల్లాల క్షేత్ర ప్రచార అధికారి ఆర్.రమేశ్చంద్ర పిలుపునిచ్చారు. గుంటూరు లాం పరిధిలోని చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం (SVEEP) కార్యక్రమంలో భాగంగా ఓటరు అక్షరాస్యత, ఎన్నికల్లో భాగస్వామ్యం అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో, తొలిసారి ఓటింగ్ లో పాల్గొంటున్న విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఎక్కువ శాతం ఓటరు భాగస్వామ్యం అభ్యర్థులకు, ఎన్నికల తరువాత ఏర్పడే ప్రభుత్వాలకు బాధ్యతను పెంచుతాయని ఆయన చెప్పారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లోపెద్ద సంఖ్యలో పాల్గొనడమే కాకుండా తమ తమ నియోజకవర్గాలలో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని తొలిసారి ఓటర్లను ఆయన కోరారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, గుంటూరు జిల్లా ఎన్నికల యంత్రాగంతో కలిసి నిర్వహించిన

ఈ ఓటరు అవగాహన కార్యక్రమంలో గుంటూరు జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ కెవివి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని దేశంలో సగర్వంగా తలెత్తుకుని నిలిచేలా ప్రజాస్వామ్యయుత, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో సహకరించాలని కోరారు. ఎన్నికలు, ఓటింగ్ ప్రక్రియలకు సంబంధించిన ప్రశ్నలడిగి, అవగాహన పెంచుతూ జాతీయ ఆంగ్ల దినపత్రిక, 'ద హిందూ' సీనియర్ పాత్రికేయులు ఎం.సాంబశివరావు, విద్యార్థులను కార్యక్రమంలో మమేకం చేశారు. అదేవిధంగా, ఓటరు భాగస్వామ్యం పెంచడానికి ఈ సార్వత్రిక ఎన్నికల్లో భారత ఎన్నికల సంఘం అమలు చేస్తున్న వయో వృద్ధులకు, నలభై శాతం వైకల్యం వున్న ఓటర్లకు 'ఇంటి వద్ద నుంచి ఓటింగ్' సౌకర్యం, వివిధ మొబైల్ యాప్ ల ద్వారా సేవలను ఆకాశవాణి, దూరదర్శన్ పాత్రికేయులు ఎం. రవిశంకర్ వివరించారు. కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ, చలపతి కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులంతా తమ కుటుంబ సభ్యులు, మిత్రులకు మే 13 వ తేదీన ఓటింగ్ లో పాల్గొనేలా ప్రచారం చేయాలని కోరారు. ఎన్నికలలో తమ విద్యార్థుల భాగస్వామ్యం పెంచడానికి ప్రత్యేక సెలవును ఆయన ప్రకటించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా, సీబీసీ తయారు చేసిన 'ఓటరు అక్షరాస్యత, అవగాహన, భాగస్వామ్యం' కరపత్రికను డాక్టర్ ఎం చంద్రశేఖర్ విడుదల చేశారు.

# గుంటూరు పార్లమెంటు వైకాపా అభ్యర్థి కిలారుకు అసమ్మతి సెగ

మొదటిపేజి తరువాయి

ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గట్టిగా పట్టుబట్టలతో గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తనయుడు వెంకటరమణ టికెట్ ఇచ్చి. ఆ తరువాత రోశయ్య పేరును ప్రకటించాల్సి వచ్చింది. గుంటూరు పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా ఉన్న కాపు సామాజిక వర్గంలో కూడా పట్టు సాధించలేక కిలారు సతమతమవుతున్నాడు. గుంటూరు పార్లమెంటు నియోజకవర్గంలో కిలారు పరిస్థితి ఆశాజనకంగా లేదనే విషయం ఇటీవల ముఖ్యమంత్రి వైయస్ జగన్ దృష్టికి కూడా వెళ్లినట్లు తెలుస్తోంది. ఒక ప్రక్క పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం వైకాపా నేతలు కొందరు రోశయ్యను ఓడించేందుకు విష ప్రయత్నాలు చేస్తున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. తెదేపా అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తుంటే కిలారు మాత్రం తెదేపాకు తగ్గట్లు ఏమాత్రం ప్రచారం చేయటం లేదని విమర్శలు జోరుగా వినవస్తున్నాయి. వైకాపాలో ద్వితీయ శ్రేణి నాయకులుగా ఉన్న అనేకమంది ప్రచారానికి దూరంగా ఉన్నట్లు సమాచారం. కొంతమంది నాయకు లు అంటి అంట నట్లు వ్యవహరించడంతో కిలారు గెలుపు పై నీలి నీడలు కమ్ముకున్నట్లు ఆ పార్టీ నేతలే చెబుతున్నారు ఇటీవల పలువురు ఇతర పార్టీ నేతలను వైకాపాలో చేర్చుకున్న ప్పటికి వారితో సమన్వయంగా పనిచేయించుకోవడంలేదనే విమర్శలు వస్తున్నాయి. తొలి దశలో కిలారుతో పాటు ప్రచారం ముమ్మరంగా చేసిన నాయకులు కొందరు దూరంగా ఉన్నారు. కొంతమంది వైకాపా నాయకులు కిలారుతో విభేదించి పార్టీకి దూరంగా ఉన్నారు. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో ఎక్కడ కూడా వైకాపా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసిన దాఖలాలు కూడా కనిపించడం లేదు. ఎన్నికల సమయం దగ్గర పడే కొద్ది రోశయ్య ప్రచారం డల్ గా సాగుతున్నట్లు ఇప్పటికే వైకాపా అధిష్టాన వర్గానికి సమాచారం అందుతోంది. ఇదిలా ఉండగా కార్యకర్తలకు, నాయకులకు, మధ్య సంబంధం లోపించడంతో ఈనెల 13వ జరిగే ఎన్నికల్లో. రోశయ్య ఎదురీదక తప్పదనే భావన కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది కాపు సామాజిక వర్గానికి చెందిన ఓటర్ల నాడి పట్టుకోవడంలో కూడా కిలారు విఫలమవుతున్నట్లు తెలుస్తోంది. కేవలం వైకాపా ప్రభుత్వ పథకాల పై ఉన్న సానుకూలతే తనకు ఓట్లు తెచ్చిపెడుతుందనే భావనలో కిలారు ఉన్నారు. తమకు అనుకూలంగా ఉన్న కొత్త ఓటర్లను తన వైపు తిప్పుకోవడంలో విఫలమవుతున్నారని చెబుతున్నారు.

**వైసిపి. సర్వే ఏమయినట్లు..?** వైకాపా అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పలు సంస్థల ద్వారా చేయించిన వివిధ రకాల సర్వేల ఆధారంగా గుంటూరు పార్లమెంటు సీటును ఈసారి కాపు సామాజిక వర్గానికి కేటాయించారు. . తదనంతరం జరిగిన పలు సర్వే ఫలితాలను ప్రామాణికంగా తీసుకొని ఏరికోరి గుంటూరు. పార్లమెంట్ సీటు. కిలారుకు ఇచ్చారు. అప్పట్లోనే ఆయన మీద తీవ్ర వ్యతిరేకతమైంది. అయితే పలువురు నేతలు మాత్రం వైకాపాలో కిలారు పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని స్థానిక నాయకుల నుండి వినవస్తోంది. పార్లమెంటు స్థాయిలో పలువురు నేతలు చేరినా కిలారు ప్రచారంలో పూర్తిగా వెనుకంజలో వున్నారని చెబుతున్నారు. ముందే ఓటమి ఒప్పుకున్నారా అనే సందేహం క్యాడర్ లో నెలకొందని చెబుతున్నారు. వైకాపా నేతల మధ్య ఉన్న సమన్వయ లోపాన్ని వైకాపా ఎంపీ అభ్యర్థి కిలారు పలుసార్లు ద్వితీయ శ్రేణి నేతలు,. సన్నిహితుల వద్ద చెబుతున్నట్లు తెలిసింది.

**గ్రావెల్ దోపిడీలో కిలారు వాటా ఎంత..?**

వైకాపా నాలుగున్నరేళ్ల పాలనలో పొన్నూరు నియోజకవర్గంలో రూ.2,200 కోట్ల విలువైన గ్రావెల్ దోచుకున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి.

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుంటూరు జిల్లా చేబ్రోలు మండల పరిధిలోని శేకూరు, వీరనాయకునిపాలెం, వడ్లమూడి, సుద్దపల్లి, వేజండ్ల తదితర ప్రాంతాల్లో గ్రావెల్‌ను దోచుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు వాటా ఉందని ఆరోపిస్తున్నారు

## నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్‌కు ఎదురుగాలి..!

మొదటిపేజి తరువాయి

ఇంతవరకు నియోజకవర్గంపై పట్టు సాధించలేకపోతున్నారు. ఉపన్యాసాల్లో కాక పుట్టేలా కేకలు వేసే అనిల్ కుమార్ ప్రచారంలో వెనకంజలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రచారం కూడా చప్పగా సాగుతోందని ఆ పార్టీ నేతలె చెబుతున్నారు....... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో భారీ నీటి పారుదల శాఖ మాత్యులుగా బాధ్యతలు నిర్వహించిన పి. అనిల్ కుమార్ యాదవ్ ను పల్నాడు జిల్లా ఎంపీ అభ్యర్థిగా ప్రకటించి, తనంతట తానే ఎంపీ అభ్యర్థిత్వాన్ని టిడిపికి అప్పజెప్పి, సెల్ఫ్ గోల్ చేసుకోనున్నదా? అంటూ స్వయంగా ఆ పార్టీకి చెందిన నాయకులే బాహాటంగా చర్చించుకుంటున్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 70శాతం పనులను పూర్తిచేసిన ఆంధ్రుల జీవనాడిగా పేరుగాంచిన పోలవరం ప్రాజెక్టు పనులను, అసెంబ్లీ సాక్షిగా ఏ ఏడాదికి ఆ ఏడాది అంటూ.... వ్యంగంగా ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, తన మంత్రిత్వ శాఖకు సంబంధించి విధులు నిర్వహించడంలో అనిల్ కుమార్ యాదవ్ పూర్తిస్థాయిలో విఫలమయ్యాడని, ఆ పార్టీ నాయకులే అభిప్రాయపడుతున్నారు. అటువంటి నాయకుడిని పౌరుషాల గడ్డ పల్నాడు జిల్లాకు కేటాయించడంతో మంత్రిగా ఉండి, ప్రతిపక్ష నాయకులను అదేపనిగా బూతుల పురాణంతో ఎదురు దాడికి దిగి, తన శాఖ యొక్క పనితీరును నిర్లక్ష్యం చేసి, ఒకింత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలలో చులకన భావం కలిగించి, తన సొంత ప్రాంతంలో కనీస అభివృద్ధి కూడా చేయలేనటువంటి అనిల్ కుమార్ యాదవ్ పల్నాడు ప్రాంతానికి ఏమి వరగపెడతాడు అంటూ ఆ పార్టీకి చెందిన నాయకులే బాహాటంగా పెదవి విరుస్తున్నారు. పల్నాడు జిల్లా టిడిపి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన లావు శ్రీకృష్ణదేవరాయలు ఇప్పటికే పల్నాడు ప్రాంతంపై పూర్తి పట్టు సాధించి, తనదైన ముద్ర వేసుకోవడం జరిగింది. ఇటువంటి తరుణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పల్నాడు జిల్లాపై ఎటువంటి పట్టు లేని అనిల్ కుమార్ యాదవ్ ను ఎంపీ అభ్యర్థిగా ప్రకటించి, తనంతట తానే సెల్ఫ్ గోల్ చేసుకుంటుందని స్వపక్షంతోపాటు విపక్షాలు చర్చించుకుంటున్నాయి. పల్నాడు జిల్లాలో గతంలో ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేసి, గెలుపొందిన వారిని గమనిస్తే విద్యావంతులు, ఆయా ప్రాంతాల సమస్యలపై అవగాహన ఉన్నవారు, తమ పరిధిలోని శాఖల నిర్వహణలో పూర్తిస్థాయిలో సఫలీకృతులైన వారు మాత్రమే ఈ ప్రాంతంలో రాణించడం జరిగింది. ఇందుకు పల్నాడు ప్రాంత ప్రజలకు రాజకీయాలపై పట్టు ఉండటమే కాకుండా విద్యావంతులు కావడం ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

## నరసరావుపేటలో వైకాపా.ఎంఎల్ఏ అభ్యర్థి గోపిరెడ్డి ఎదురీత..!

మొదటిపేజి తరువాయి

మనస్తత్వం, ఎవరికి ఏ సమస్య ఉన్న నేనున్నానంటూ ముందుగా వారి వద్దకు వెళ్లి సమస్య పరిష్కారానికి మార్గాలు ఎతకడం ,అందరిని ఏకథాటిపైకి తెచ్చేందుకు కృషి చేసిన తీరు నలుగురిని ఆకట్టుకోవడంతోపాటు ,వేల సంఖ్యలో టిడిపిలో చేరడంతో గెలుపు దిశగా అరవింద బాబు అడుగులు వేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని రియల్ ఎస్టేట్ రంగంలో తనకు తానే సాటిగా ఎవరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన అతనికి తెలియకుండా చేయకూడదనే నిబంధన స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తీరు ఉండటంతో ఆర్థికంగా నష్టపోయిన వారు ,ప్రత్యర్థుల చెంత చేరడం ఇతనికి నష్టాన్ని కలిగిస్తుందనే విమర్శలు లేకపోలేదు. నియోజకవర్గంలో బలంగా ఉన్న గజ్జల బ్రహ్మారెడ్డి మొదట్లో సహకరిస్తానన్నప్పటికీ వారిద్దరి మధ్య నేటికీ సఖ్యత కుదరలేదంటే నరసరావుపేట వాటమిదిసిగా ముందంజలో ఉందనేది ప్రజల అభిప్రాయం. రానున్న ఎన్నికల తేదీ నాటికైనా వీరందరిని ఏకతాటి పైకి తెస్తారన్న నమ్మకం కార్యకర్తలు ,సెకండ్ గ్రేడ్ నాయకుల్లో లేకపోవడంతో గెలుపు దిశగా అవకాశం ఉన్న అరవింద్ బాబు చెంతకు చేరితే, రేపు అవకాశాలన్న వస్తాయన్న ఆశతో ప్రతి ఒక్కరు అరవింద బాబు చెంతకు చేరుతున్నారు. ఏది ఏమైనా జగన్ పదేపదే నా ఎస్సీ నా ఎస్టి నా బిసి అని చెబుతున్నప్పటికీ ఆ పాచిక నరసరావుపేటలో పారేట్టు కనిపించడం లేదు. గతంలో ఒకసారి ఓడిపోయిన అరవింద బాబుకు సానుభూతి బలంగా పనిచేసే అవకాశం ఉండటంతో ప్రతి ఒక్కరి ఆశలు అడుగులు అరవింద బాబు వైపు వేస్తున్నారు.

**ఎవరికి వారే యమునాతీరే..** ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లా తీరు ఎవరికివారు యమనాతీరు కనిపిస్తుంది. నియోజకవర్గంలో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తమ కార్యకర్తలను, అసహనంగా ఉన్న నాయకులను , ఏకంచేయలేకపోవడం అతని ఓటమికి బాటలు వేస్తుంటే నూతనంగా నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అనిల్ యాదవ్ తీరు అంతంత మాత్రమే ఉంది. కొత్తగా నరసరావుపేట పార్లమెంటు పరిధిలో పోటీ చేస్తుండడంతో , ఆ నియోజకవర్గాల అభ్యర్థులపై ఆధారపడడం, కనీసం ఎవరు కార్యకర్త, ఎవరు నాయకుడు అనే సంగతి కూడా తెలియలేని స్థితిలో అనిల్ యాదవ్ ఉన్నాడు అంటే అతిశయోక్తి కాదు. సీఎం జగన్ ఆదేశాల మేరకు అత్యధికంగా పార్లమెంటు పరిధిలో ఉన్న యాదవ సామాజిక వర్గానికి ఎంపీ సీటు కేటాయించినప్పటికీ ఆ స్థాయిలో యాదవ సామాజిక వర్గంలో ఉన్న కార్యకర్తలను ఏకం చేసే స్థితిలో విఫలమైనట్టుగా ప్రజలు చెప్పుకుంటున్నారు. టిడిపి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన శ్రీకృష్ణదేవరాయలు ఇప్పటివరకు నరసరావుపేట ఎంపీగా ఉండడం ఏ నియోజకవర్గంలో ఏ నాయకులు బలమైన నాయకులు అతనికి తెలిసి వచ్చిన అంశం కాగా , అనిల్ యాదవ్ కు పార్లమెంట్ పరిధిలో నాయకులను కొత్తగా పరిచయం చేసుకునే పరిస్థితి ఏర్పడడం అరవింద్ బాబుకు కలిసి అంశాన్ని చెప్పవచ్చు. ఏది ఏమైనా రానున్న ఎన్నికలలో అనిల్ యాదవ్ కు ,గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి పరాజయంతప్పదనే నానుడి స్థానికంగా బలంగా వినిపిస్తుంది.

## ఇండియా కూటమి అభ్యర్థుల్ని గెలిపించండి



పొన్నూరు మేజర్ న్యూస్ : కేంద్రంలో ఉన్న మతోన్మాద బిజెపి మరియు రాష్ట్రంలో ఉన్న నిరంకుశ వైసీపీ ప్రభుత్వాలను ఓడించి ప్రజాస్వామ్య సెక్యులర్ ఫ్రంట్ అయిన ఇండియా కూటమి కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మరియు మాజీ ఎమ్మెల్సీ శ్రీ జల్లి విల్సన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ హయాంలో దేశాన్ని అధోగతి పాలు చేసిందన్నారు . మోడీ పాలనలో కార్మికులకు రక్షణ లేదని ఆయన పేర్కొన్నారు . దేశం సుభిక్షంగా ఉండాలంటే ఇండియా కుటుంబ అభ్యర్థులైన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ ను పొన్నూరు అసెంబ్లీ అభ్యర్థి లను భారీ మెజార్టీతో గెలిపించాలని .పొన్నూరులో కాంగ్రెస్ ఫ్రంట్ నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ సిపిఎం. అమాద్మీ పార్టీలు బలపరిచిన గుంటూరు పార్లమెంటు సిపిఐ అభ్యర్థి కామ్రేడ్ జంగాల అజయ్ కుమార్ గుర్తు కంకి కొడవలి గుర్తుపై మరియు సిపిఐ , సిపిఎం ఆమ్ ఆద్మీ బలపరిచిన పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి జక్కా రవీంద్రనాథ్ గుర్తు హస్తం గుర్తుపై మీ పవిత్ర మైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా కోరారు. రాష్ట్రం విడిపోయి పది సంవత్సరాలైనా రాజధాని లేక ప్రత్యేక హెూదా లేక నిరుద్యోగంతో రాష్ట్రం కూనారిల్లుతుందన్నారు సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు మా పూర్తి బాధ్యత అని చెప్పిన కేంద్రం మొండి చేయి చూపించిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణమని చెప్పిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసగించిందన్నారు సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ ముసే లేదని ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీ కరణించ ప్రయత్నం మానుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సిపిఐ నాయకులు వెంకట్రావు , ఏమైంది ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి రామారావు, కళాకారులు రాజేంద్ర డి శ్రీను మహిళ సమాఖ్య నాయక రాంద్రు కుమారి, సుగుణ ,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో కూటమి అభ్యర్థులు భారీ రోడ్ షో



పొన్నూరు మేజర్ న్యూస్ : కూటమి అభ్యర్థుల గెలుపు కోరుతూ పొన్నూరు పట్టణంలో మంగళవారం భారీ ర్యాలీ చేపట్టారు. ఈ భారీ ర్యాలీ నందు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆ పార్టీ శ్రేణులతో కలిసి పొన్నూరు పట్టణంలో భారీ రోడ్డు షో నిర్వహించారు. ప్రచార రథం పై ప్రజలకు అభివాదం చేస్తూ కూటమి గుర్తు సైకిల్ పై ఓటు వేసి గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు . రాష్ట్ర అభివృద్ధి ఆడి తోనే సాధ్యమని వారు పేర్కొన్నారు . ప్రత్యేక హెూదా రాజధాని లేకుండా చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపాలని వారి కోరారు . రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలన సాగుతుందని రౌడీయిజం అరాచకాలు ఎక్కువయ్యాయని వారు దుయ్యబట్టారు. అభివృద్ధి అంటూ జరిగితే కూటమితోనే సాధ్యమని ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు కోరారు. ప్రచారంలో పట్టణ, మండల తెదేపా జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పెదకాకానిలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ టిడిపిలో చేరిన మాజీ సర్పంచ్ కుమారుడు సయ్యద్ మౌలాలి



పెదకాకాని మేజర్ న్యూస్: పెదకాకాని వైసిపి పార్టీ ఎదురు దెబ్బ తగిలింది పెదకాకాని మాజీ సర్పంచ్ దివంగత నేత సయ్యద్ బాజీ కుమారుడు వైకాపా కీలక నాయకుడు సయ్యద్ మౌలాలి మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు మౌలాలిని ధూళిపాల నరేంద్ర కుమార్ తెలుగుదేశం పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించి కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు దీంతో మౌలాలి కి సంబంధించిన పలు కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నట్లు అయింది అనంతరం సయ్యద్ మౌలాలి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను దుశాల్వా కప్పి ఘనంగా సన్మానించారు తెలుగు దేశం పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ సయ్యద్ మౌలాలి పార్టీ ఫండ్ గా 50 వేల రూపాయలను పార్టీకి అందజేశారు ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ పుట్టిన ఊరికి సేవ చేయాలనే సంకల్పంతో భద్రాచలం ఐటిసి ఫ్యాక్టరీలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గా ఉన్న తాను ఉద్యోగానికి రాజీనామా చేసి సొంత ఊరికి రావడం జరిగిందని అన్నారు ప్రజల పట్ల ప్రజల సమస్యల పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కి ఉన్న అంకిత భావానికి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు సౌమ్యుడు స్నేహశీలి అయిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రజల సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తున్నారని రాబోయే కాలంలో కూడా ప్రజలకు చేరువుగా ఉండి ప్రజాసేవకే పునర్ అంకి తం అవుతున్నారని తెలిపారు రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ప్పటి నుండి విధ్వం సకర పాలన కొనసాగిస్తూ అభివృద్ధిని గాలికి వదిలేసిందని ప్రజలు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యువతకు ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని సామాన్యులు ఉపాధి అవకాశాలు కోల్పోయి ఆర్థికంగా చితికి పోయారని అన్నారు పెదకాకానిలో అధిక జనాభా కలిగిన ముస్లిం సోదరులకు షాదీ ఖానా పాతూరు ముస్లిం స్మశాన వాటికలో అంతర్గత రోడ్లు ముస్లిం యువకులకు చదువుకున్న విద్యార్థులకు లైబ్రరీ సౌకర్యం ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలు అవసరంగా ఉన్నాయని వాటిని సాధించుకోవాలంటే సమర్థవంతుడైన నాయకుడు వల్లే అవుతుందని నమ్మి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తున్నట్లు తెలిపారు గ్రామంలో చదువుకున్న యువకులకు వారి స్కిల్ కు తగినట్లుగా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని గ్రామ ప్రజల ఆర్థిక స్థితి మెరుగుపడాలంటే ప్రతి కుటుంబంలో ఆర్థిక భరోసా కలిగించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు ఈ సందర్భంగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొనిఆర్థికంగా స్థిరపడి తన కుటుంబానికే పరిమితం కాకుండా సొంత ఊరికి సొంత గడ్డకు సేవ చేయాలని సంకల్పంతో వచ్చిన సయ్యద్ మౌలాలి నిర్ణయాన్ని అభినందించారు పెదకాకా నిలో మౌలాలి సూచించిన సమస్యల పరిష్కారా నికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు మేజర్ మండలమైన పెదకా కానిలో షాదీ ఖానా లేక ముస్లిం సోదరులు పెళ్లిళ్ల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తాను గమనించానని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గుంటూరు పార్లమెంట్ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో ఎంపీ నిధులు ఎమ్మెల్యే నిధులు సమీకరించుకొని షాది ఖానా ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ముస్లిం స్మశాన వాటికలో ఇప్పటికే తెలుగుదేశం పార్టీ హయాంలో నమాజ్ చేసుకోవడానికి అనుకూలంగా ఈద్గా ముందు15 లక్షల రూపాయలతో డార్మెటరీ ఏర్పాటు చేయడం జరిగిందని తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే స్మశాన వాటికలో అవసరమైన అంతర్గత రోడ్ల నిర్మాణానికి తప్పనిసరిగా కృషి చేస్తానని అన్నారు ముస్లిం యువతలో ఉన్న నైపుణ్యాలను తెలుసుకొని వారికి తగిన ఉపాధి కల్పించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు గ్రామంలో ప్రజలకు ఉన్న ఇళ్ల పట్టాల సమస్యలు పరిష్కరించి శాశ్వతంగా పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు మన వారి చెరువులో ఉన్న చిన్న సన్నకారు రైతుల పొలాల సమస్యలను పరిష్కరించి తిరిగి వారికే సంపూర్ణ హక్కులతో పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు గ్రామంలో తాగునీటి మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామన్నారు కరెంటు లోపలికి సమస్యను కూడా తగినన్ని ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి పరిష్కరిస్తామన్నారు వైకాపా ప్రభుత్వం అర్ధాంతరంగా ముగించిన రహదారుల పనులన్నీ పూర్తి చేస్తామన్నారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఇన్చార్జి షేక్ అబ్దుల్ అజీజ్ తెలుగుదేశం దేశం పార్టీ నాయకులు షేక్ బాబు షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

## ఖాళీ పత్తి గోతాలలో తరలిస్తున్న నగదు స్వాధీనం

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: ఖాళీ పత్తి గోతాలు కింద తరలిస్తున్న నగదును చెక్ పోస్ట్ అధికారులు గుర్తించారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం నడింపాలెం 16వ నంబర్ జాతీయ రహదారిపై హైవే చెక్ పోస్ట్ సమీపంలో ఎస్ ఎస్ టీ టీమ్ మంగళవారం వాహనాలను తనిఖీ చేస్తుంది. గుంటూరు నుండి నెల్లూరు వెళ్తున్న లారీని అధికారులు తనిఖీ చేశారు. ఖాళీ గోతాల కింద నగదు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ మొత్తాన్ని లెక్కించగా రూ.40 లక్షలు ఉన్నట్లు అధికారులు



గుర్తించారు. గుంటూరు డీఎస్ నగర్ ఏటుకూరు రోడ్డుకు చెందిన లారీ డ్రైవర్ నాగమల్లి రమణయ్యను పోలీసు లు, విధుల్లో ఉన్న ఎలక్షన్ అధి కారులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పత్తి అమ్మగా వచ్చిన డబ్బులు అని డ్రైవర్ నాగమల్లి రమణయ్య అధికారులకు వివరించినట్లు తెలిసింది. దీనిపై అధికారులు విచారణ చేస్తున్నట్లు సౌత్ డిఎస్పి మహబూబ్ బాషా విలేకరులకు తెలిపారు.

## రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభంజనం ఖాయం : మురళి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభంజనం సృష్టించడం ఖాయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, ప్రత్తిపాడు ఎన్నికల కో ఆర్డినేటర్ తాడిశెట్టి మురళి మోహన్ వ్యాఖ్యానించారు. సోమవారం రాత్రి తాడికొండ నియోజక వర్గం ఫనిదం గ్రామంలో సర్పంచ్ బాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం, అలాగే గుంటూరు పశ్చిమ నియోజక వర్గం 21 వ డివిజన్ కృష్ణబాబు కాలనీ లో చింతల దేవి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. మంగళవారం పట్టాభిపురం లోని తాడిశెట్టి కార్యాలయంలో ప్రత్తిపాడు నియోజక వర్గం లోని సి ఆర్ నగర్ కు చెందిన వైసిపి శ్రేణులు కుంచపు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మూకుమ్మడిగా తాడిశెట్టి మురళి మోహన్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ... రాష్ట్రమంతా టీడీపీ కూటమికి జోరుగా అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. వైసిపి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, చేసినా ఓటమిని నుంచి తప్పించుకోలేరని మురళి మోహన్ హెచ్చరించారు. ప్రజల ఆశీర్వాదంతో టీడీపీ కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీ తో గెలవడం తథ్యమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న కూటమి సభలకు పోటెత్తుతున్న జన సంద్రాన్ని చూసి వైసిపి అభ్యర్థులకు ఓటమి భయం పట్టుకుందని మురళి ఎద్దేవా చేశారు. కార్యక్రమాల్లో తిరపతి, ఏసునాథం, శ్రీనివాసులు, భాస్కర్, మంగారావు, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఎంప్లాయిస్ పోలింగ్



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలో

ఎంప్లాయిస్ ఓటింగ్ మంగళవారం ముమ్మరంగా సాగింది. స్థానిక వీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటుచేసిన ఎంప్లాయిస్ పోలింగ్ కేంద్రంలో పొన్నూరు ,గుంటూరు ఈస్ట్ ,గుంటూరు వెస్ట్ మంగళగిరి ,ప్రత్తిపాడు ,తెనాలి, తాడికొండ తదితర గ్రామాలకు చెందిన ఎంప్లాయిస్ ఓటర్లలకు జరిగిన ఎన్నికలలో ఈనెల 13న జరిగే పోలింగ్ కేంద్రాలలో విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ నందు ఉద్యోగులు ఉదయం 8 గంటల నుండి బారులు తీరారు. పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఏ లక్ష్మీకుమారి అధికారులతో కలిసి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఎంప్లాయిస్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే హెూం ఓటింగ్ ద్వారా 703 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 13న జరిగే ఎన్ని కలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా తెనాలి సబ్ డివిజన్ చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని పొన్నూరు నియోజకవర్గ సమస్యాత్మక గ్రామాలైన గుండవరం, గొడవర్రు గ్రామాలలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఐన గుండవరం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల మరియు గొడవర్రు గ్రామం లో ప్రభుత్వ హైస్కూలలో పర్యటించి అక్కడ ఎలక్షన్స్ సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతాపరమైన చర్యలను మరియు బందోబస్తుకు సంబంధించి ట్రైనీ ఐపిఎస్ అధికారి, చేబ్రోలు ఎస్సై తో కలిసి పోలింగ్ కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. భద్రత ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. బారికేడ్ల ఏర్పాటు, ఓటర్ల రాకపోకలు, పార్కింగ్, ట్రాఫిక్ తదితర విధివిధానాలపై క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేసారు పోలింగు రోజున పోలింగు కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఓటు హక్కు వినియోగించుకునే వారు తప్పా ఇంకెవ్వరూ ఉండకుండా చూడాలని అధికారులను కోరారు. అంతేకాకుండా వేసవి కాలం కనుక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు మౌలిక సదుపాయాల గురించి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్ధేశం చేశారు. గత ఎన్నికల సమయంలో ఈ పోలిక కేంద్రంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని ఎలక్షన్ రోజు ముందస్తుగా పోలీసు వారు తీసుకునే చర్యలకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారా, (లేదా) టోల్ ఫ్రీ నంబర్ 112 లకు లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ వివరించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి మనోజ్ హెగ్డే, చేబ్రోలు యస్ ఐ మహేష్ ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి విజయంతోనే అభివృద్ధి సాధ్యం - మొహమ్మద్ నసిర్!



గుంటూరు , మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ మంగళవారం గుంటూరు 17 డివిజన్లో సాయికృష్ణ నగర్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి హామీ ఇస్తూ ముందుకు కొదసాగారు.కార్యక్రమంలో మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని గుంటూరు తూర్పు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. ఈ సందర్భంగా 17 డివిజన్లో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మహాశక్తి, బీసీలకు రక్షణ చట్టం తదితర అంశాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో సామాన్యుడికి బ్రతికే స్వేచ్ఛ లేకుండా పోయింది. పేదలకు అందాల్సిన పథకాల సొమ్మును వైసీపీ ప్రభుత్వం వాళ్ల సామాజిక వర్గానికి సంబంధించిన కాంట్రాక్టర్లకు నిధులు మళ్లించి ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడు. వచ్చేనెల నుండి ప్రతి ఒక్కరికి 4వేలు చొప్పున పెన్షన్ అందజేస్తాం అని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు ఎవరు ప్రవేశపెట్టలేదని రానున్న రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా యువతకు ఉద్యోగాలు రావాలన్నా చంద్రబాబు గారు మళ్లీ అధికారంలోకి రావా లన్నారు. ఈ వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ మీద చేస్తున్న దుష్ప్రచారాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు గుణ పాఠం చెప్పే రోజులు తొందర లోనే ఉన్నాయన్నారు రానున్న ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థన మొహమ్మద్ నసీర్, పార్ల మెంట్ అభ్యర్థి అయిన పెమ్మసాని చంద్రశేఖర్ గారిని గెలిపించుకొని ఈ వైసీపీ ఎమ్మె ల్యేలకు ఎంపీలకు రాక్షసి ముఖ్యమంత్రి కి గుడ్ బాయ్ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మల్లంపూడి శ్రీనివాస్, వార్డ్ ప్రెసిడెంట్ సూర్య శీను, అలీ, గుంటూరు తూర్పు మహిళా అధ్యక్షురాలు వజ్జా లక్ష్మి, రహిమునిస,రతం శెట్టి జగన్,గోగినేని హరికృష్ణ,కొత్తగంటి వెంకటేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల ప్రత్యేకం

# సంతోషాలు మళ్ళీ వస్తాయి

**జీవితంలో జరిగే ఒక దురదృష్టం మరో గొప్ప అదృష్టానికి దారితీస్తుంది. జీవితంలో జరిగే ఒక అవమానం మరో గొప్ప రాజపూజ్యానికి దారితీస్తుంది. దీనిని గమనించుకుంటే మన జీవితానికి గొప్ప ఊరట లభిస్తుంది. రేపటి రోజు బాగుంటుందనే కదా ఈ రోజున మనం బ్రతికేది. ఈ ఆశావాదం గనక లేకపోతే జీవితాలపై ఆశలు వదులుకోవలసినదే. చావు అంచువరకూ వెళ్ళి తృటిలో తప్పించుకొని ఆనక కారణ జన్ములుగా మారిన వారూ ఉన్నారు. చాలా మంది పెద్దలు చెప్పేదేమంటే జీవితంలో ఒకటి, రెండు దెబ్బలు తగలాలి. అపుడే రాటుదేలతారు. అలా కాక కంఫర్ట్ జీవితానికి అలవాటుపడితే పరిస్థితులు ఏ కొంచెం మారినా తట్టుకోలేరు.**

నేటి యువతకు ప్రతీదీ ఓవర్నైట్‌లో జరగవలసి నదే. ఆగలేరు. లాగ్ అంటారు. ఒక చెట్టు మహా వృక్షంగా మారటానికి కొన్ని వత్సరాలు తీసుకుం టుంది. అలానే మన జీవితంలో కూడా రోజూ అద్భుతాలు జరగవు. కొన్నేళ్ళకి అద్భుతాలు జరుగు తాయి. అప్పటివరకు మనం వేచి ఉండాలి. వేచి ఉండాలి అంటే ముందు మనం బతికి ఉండాలి. బతికి ఉండాలంటే సమాజం గురించి పెద్దగా ఆలోచించ కూడదు. మారుతున్న సమాజాన్ని గమనించాలి. కానీ మనం, మన విలువలు మారకూడదు, మార్చుకోకూడదు. అందరూ మారుతున్నారు, మనమూ మారాలి అనే భావనలో మనుషులను పడదోసుకుంటూ వెళ్ళకూడదు.

**నలుగురితో నారాయణ అనొద్దు....**

కొందరి అభిప్రాయాలు తరచుగా మారి పోతుంటాయి. మరికొందరి అభిప్రాయాలు బలంగా, ధృడంగా ఉంటాయి. అభిప్రాయాలు మార్చుకొనేవారు అందలం ఎక్కినా ధృడంగా ఉన్నవారి భావాల వల్లనే అనేది మరువరాదు. నేను డిగ్రీ సెమిస్టర్ పరీక్షల జవాబులను మూల్యాంకనం చేస్తుంటాను. నా వద్దకు వచ్చేవి ఒక నలభై ఆన్సర్ షీట్లు అనుకుంటే, వానిలో దాదాపుగా 38మంది ఒక ఆన్సర్ మక్కీకి మక్కీ దించేస్తుంటారు. అందరూ ఒకే గైడ్ టెస్ట్‌పేపర్ చదవటమో, మరేదేనో నాకు తెలియదు కానీ ఓ ఇద్దరు జవాబులు వెరైటీగా, కాన్సెప్టబుల్ గా సబ్జెక్టివ్‌గా రాస్తారు. మరి నేను ఎవరికి ఎక్కువ మార్కులిస్తానో మీరు గెస్ చేయగలరు. జీవితంలో నలుగురితో నారాయణ అనొద్దు. రాజీపడి రాళ్ళుగా మారొద్దు. రత్నాల్లా మెరవాలి. పదిమంది మీ గురించి గొప్పగా చెప్పుకోవాలి. ఆ గొప్పలో మీరు సమాజానికి ఉపయోగపడాలి. **జీవించడం ఎందుకో తెలిసిన వ్యక్తి జీవనం ఎలా ఉన్నా భరించగలరు. ప్రతిదానికి ఒక సమయం ఉంటుంది.**



మీ జీవితంలో యవ్వనం కేవలం 15 సంవత్సరాలే. వన్స్ పెళ్ళి అయిందా?! ఇకపై మీరు చేసే ప్రతి పనికి మరొకరికి జవాబుదారీ అవ్వాల్సిందే! ఎట్టిపరిస్థితుల్లోనూ మీ జీవితం మీ చేతిలో ఉండదు. మీ రిమోట్ ఎవరుపడితే వారు కంట్రోల్ చేస్తారు. స్క్రీన్‌పై మీ బొమ్మను చూసి ఆనందపడతారు. అంటే పెళ్ళి చేసుకోవద్దని కాదు, కానీ ప్రతిదానికి ఒక సమయం ఉంటుందనేది చెప్పదలచాను.

**ఒక దురదృష్టం మరో గొప్ప అదృష్టానికి దారి తీస్తుంది.**

నారా చంద్రబాబునాయుడు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి సి.ఎం.గా ఉన్నపుడు వచ్చిన అనేక డి.ఎస్సీ ప్రకటనల్లోని ఒక డిఎస్సీ ప్రకటనకు స్పందించి అప్లయి చేసి భీకరంగా చదివాడు ఒక బాబు. కానీ పాపం తోటివారు ఎంపికయ్యారు. కానీ తాను టీచర్‌గా ఎంపిక కాలేదు. ఆ బాబు భలే బాధపడ్డాడు. ఎంతగా అంటే హృదయం కందిపోయే లాగ. కానీ అదే సమయంలో డి.వై. ఇ.ఓ.కు అనగా డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్‌కి నోటిఫికేషన్ పడి ఉన్నది. కసిమీద తాను మళ్ళీ చదివాడు. ఈసారి ఏకంగా డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అయ్యాడు. తాను డి.ఎస్సీకి సెలక్ట్ అయి ఉంటే ఒక టీచర్‌గా మిగిలిపోయేవాడు. కానీ దానిని సాధించలేక పోయినందున డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అయి ఆనక కొన్నాళ్ళకి డి.ఇ.ఓ. అయి జిల్లా టీచర్లందరి మీద అధిపతి అయ్యాడు. జిల్లా విద్యాశాఖకు తాను కార్యనిర్వాహకుడు అయ్యాడు. ఇన్‌స్పెక్షన్లపై స్కూళ్ళకు వెళితే తనతో డీఎస్సీకి ప్రిపేరయి సెలక్ట్ అయిన టీచర్లు గౌరవ సూచకంగా లేచి నిలబడ్డారు. చూడండి! అందుకే నేనంటున్నా 'ఒక దురదృష్టం మరో గొప్ప అదృష్టానికి దారి తీస్తుంది. కావలసినదల్లా ఒకే ఒక్క ఆశావాదం.

**మనసు పెట్టి పని చేయండి...**

మీరు ఒక పనిని మొదటిసారి చేస్తున్నపుడు తప్పనిసరిగా మీ మెదడు అందులో పెట్టి తీరాలి. అప్పుడు ఆ పని ఎలా చేయాలో తెలుస్తుంది. అనంతరం ఆ పని రెండోసారి చేయవలసివచ్చినపుడు అది సులువు అవుతుంది. ఎంతటి సులువు అంటే మీరు వేరొకరికి చెప్పేటంతగా.

**మైండ్ సెట్ మార్చుకోవాలి...**

మన ఉద్యోగార్థుల్లో చాలామంది గ్రూప్స్ పరీక్షలకి ఎంపిక కాలేకపోయాము అని బాధ పడుతుంటారు. కానీ భవిష్యత్తుని ఎవరు చూచారు అంచనాలు వేయడం తప్ప. ఏమో? రేపు మీకోసం ఇంతకన్నా పెద్దది దేవుడు రాసిపెట్టే ఉంటాడు. కొన్ని ఉదాహరణలున్నాయి కదా! మీ కష్టం మీరు చేయండి. మీరు చేసే ఈ కష్టం ఏ రంగంలోనయినా మిమ్మలను ఉన్నత శిఖరాలకి చేరు స్తుంది. ఆందోళన వల్ల ఒత్తిడి, ఈ రెండూ కలసి మంచి జీవనానికి శత్రువులు అని గ్రహించండి. ఎంతసేపటికీ నాకేంటి లాభం? అనుకోకుండా నేను కూడా అంటూ మైండ్ సెట్‌తో ఉండండి. ప్రకృతి కరుణించక మానదు. వర్షం కురవక ఆగదన్నట్లుగా మీ జీవితంలోనూ ఆనంద పుష్పాలు పూస్తాయి. పచ్చటి తివాచీ పరచుకుంటుంది. ఒక్కసారి మనం మన గత జీవితానికి తిరిగి చూస్తే అన్నీ దుఖాలే ఉండవు. అందులో సంతోషాలూ ఉంటాయి. అవే సంతోషాలు మళ్ళీ మన జీవితంలో రిపీట్ కాకుండా ఉంటాయా? చెప్పండి?



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## జిల్లా అధికారులతో ఎన్నికల ప్రధాన అధికారి సమీక్ష

గుంటూరు, మేజర్ న్యూస్ : మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ కొనసాగుతున్న విధానం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఈవియంల పంపిణీ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడం, పోలింగ్ అనంతరం ఈవి యంలు భద్రపరచే స్ట్రాంగ్ రూముల ఏర్పాట్లు, భద్రత, కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు, యంసీసీ నోడల్ అధికారి వీరాచారి పాల్గొన్నారు.

## గుజ్జనగుండ్ల అభివృద్ధికే మొదటి ప్రాధాన్యం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గుజ్జనగుండ్ల అభివృద్ధికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ,జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గళ్ళా మాధవి హామీ ఇచ్చారు.మంగళవారం 39,42,43వ డివిజన్ లలో గుజ్జనగుండ్ల, బొడ్రాయి సెంటర్, సాయి కృష్ణ నగర్, సుగాలీ కాలనీ,యస్.వి యస్ కాలనీలో గళ్ళా మాధవి ఎన్నికల ప్రచారంలో ప్రారంభించారు. డివిజన్ లో వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయని రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ కూడా సక్రమంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు సాధారణంగా ప్రజలు సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా కోరుకుంటారు పాలకులు దానికి తగ్గట్టు అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టాలని మాధవి తెలిపారు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ వైపు నడిపి ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని మాధవి కొనియాడారు.ఈ కార్యక్రమంలో సింగంశెట్టి వీరయ్య,షేక్ మీరాబీ, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, లంకా ఉదయ్,కొమ్మినేని కోటేశ్వరావు, జమ్ముల వీరాంజనేయులు, వడ్లమూడి వెంకటేశ్వరావు, బెజవాడ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఉద్యోగులు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల్లో ఓపిఓ విధులు కేటాయించబడిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ని 3వ రోజు 1147 మంది ఉద్యోగులు సద్వినియోగం చేసుకున్నారని, అందుకు తగిన విధంగా అసౌకర్యం కల్గకుండా, హెల్ప్ డెస్క్ లు, అదనపు కౌంటర్లు ఏర్పాటు చేశామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం స్థానిక ఏసి కాలేజీలోని ఫెసిలిటేషన్ సెంటర్ ని పరిశీలించి, పోస్టల్ బ్యాలెట్ కి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్, ఆర్ఓ మాట్లాడుతూ, ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుని వినియోగించుకోవడానికి అనువుగా ఏసి కాలేజ ఫెసిలిటేషన్ సెంటర్ లో తూర్పు నియోజకవర్గానికి 2, ఇతర నియోజకవర్గాలకు మరో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే తూర్పు నియోజకవర్గం ఓటింగ్ కు 5 కౌంటర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మంగళవారం ఓపిఓలు 1147 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని తెలిపారు. 5,6,7 తేదీల్లో తూర్పు నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 1723 మంది వినియోగించు కున్నారని పేర్కొన్నారు.

# జగన్ రాష్ట్రానికి సంక్షేమ వర్షం కురిపించాడు







తెనాలి,మేజర్ న్యూస్: గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరు కలిసి పని చేయాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 26,27,28,29,30 వార్డులలో ఎన్నికల ప్రచారం రోడ్ షో కొనసాగింది.పాండురంగపేట నుంచి డాక్టర్ రావి రవీంద్రనాథ్ రోడ్డు మీదగా ఆలపాటి వారీ వీధి, సుల్తానాబాద్,తెనాలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి,వివేక స్కూల్,కమ్యూనిటీ హాల్ వరకు సాగింది.కౌన్సిలర్లు నూర్ ఇస్మాయిల్, యతాటి అనిల్,కవితా బాయ్,జయపాల్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని హారతులు పలికారు. అనంతరం బాణాసంచా కాల్చారు.ఈ సందర్భంగా అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు ప్రజల భవిష్యత్ ని నిర్ణయించేదని మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావాలని దుష్టులు ఎదురుచూస్తున్నారన్నారు.ఈ దుష్టులను అంతమొందించే దుకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు.అభివృద్ధి చేశానని చెప్పే మనోహార్ తెనాలిలో ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలన్నారు.కరోనా సమయంలో హైదరాబాద్ లో సేద తీర్చుకున్న మనోహార్ నేడు అధికారం కోసం తెనాలి వచ్చారని కేవలం ఆయనకు అధికారమే కావాలని ప్రజలు బాగోగులు పట్టవని విమర్శించారు.రాష్ట్రాన్ని సంక్షేమమనే వర్షాన్ని కురిపించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇలాంటి సంక్షేమం రాష్ట్ర ప్రజలు ఎన్నడు చూడలేదని చెప్పారు.40 సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే ఈ పెద్ద మనిషి రాష్ట్రానికి ఏమి అభివృద్ధి చేశారో తెలియజేయాలని అన్నారు.నేడు రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారంటే జగన్మోహన్ రెడ్డి తెచ్చిన పథకాల వలనే సంతోషంగా ఉన్నారని ఎన్ని కుయుక్తులు పన్నిన తెదేపా, జనసేనకు ప్రజలు అధికారం ఇవ్వరన్నారు. 2024లో రాష్ట్రంలో ఫ్యాన్ ప్రభజనం సృష్టించబోతుందని ఆపే శక్తి ఎవరికి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని వార్డుల కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

**తెదేపా, జనసేన నుండి వైసీపీలో చేరికలు**

స్థానిక 16వ వార్డు మాజీ కౌన్సిలర్ స్వర్గీయ యనమద్ది పోతురాజు సతీమణి పద్మ ఆధ్వర్యంలో 14వ వార్డుకు చెందిన 50 మంది తెదేపా,జనసేనను వీడి అన్నాబత్తుని శివకుమార్ సమక్షంలో వైసీపీలో జాయిన్ అయ్యారు.వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని వారు తెలిపారు.శివకుమార్ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**శివకుమార్ కి అడుగడుగునా నీరాజనాలు**

ప్రచారంలో భాగంగా వార్డుల్లోకి విచ్చేస్తున్న అన్నాబత్తుని శివకుమార్ కి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. 2024లో ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మాదేనని శివకుమార్ కి చెప్పారు.తెనాలిలో ఎంతమంది ఎమ్మెల్యేలుగా చేసిన ప్రాంతానికి గుర్తింపు తెచ్చిన నాయకుడు మీరేనని ఆ గుర్తింపు మరెవరూ తీసుకురాలేదని వాపోయారు.తెనాలి అభివృద్ధి మీతోనే సాధ్యనని ఆయనకు చెప్పారు.రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేయాలని శివకుమార్‌ని కోరారు.

# శివన్న గెలుపుకు జేబిఎఫ్ విస్తృత ప్రచారం



తెనాలి,మేజర్ న్యూస్:తెనాలి అభివృద్ధి ప్రదాత సిట్టింగ్ ఎమ్మెల్యే,వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా బత్తుని శివకుమార్ కు జై భీమ్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కటేవరపు దేవనంద్,సభ్యులు వెలుగు జాషువా నగర్,అంబే ద్కర్ కాలనీలో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జై భీమ్ ఫెడరేషన్ వ్యవస్థాపకలు కటేవరపు దేవనంద్ మాట్లాడుతూ రాష్ట్ర మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.అప్పటి నుండి నియోజకవర్గంలోని రూరల్ మం డలం,పట్టణం, కొల్లిపర మండ లాల గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓట ర్లను కలసి వారికి అవగా హన కల్పిస్తూ శివకుమార్ గెలుపు కృషి చేయా లని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అందులో భాగంగానే నంది అభివృద్ధి,నియోజకవర్గ అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,ఎమ్మెల్యేగా శివకుమార్ ఉండాలని అన్నారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి రావాలని చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ ఎదురుచూస్తున్నారని వారిని నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు, నియోజ కవర్గ ప్రజలు లేరని తెలిపారు. నియోజకవర్గంలో పేదల కు 27 వేల నివేశన ఇచ్చిన ఘనత రాష్ట్రంలో శివనన్నకే దక్కుతుందని రానున్న రోజుల్లో ఇలాంటి అభివృద్ధి కొనసాగాలంటే తెనాలిలో శివకుమార్ గెలవాలని కోరారు.కార్యక్రమంలో ఆయన వెంట సభ్యులు చిలక సుమతి,సయ్యద్ ఆషా,కటేవరపు గోవా కుమారి,కొత్తపల్లి రామారావు,నందివెలుగు గ్రామస్థులు ఉన్నారు.

# గుంటూరును ఘనంగా తీర్చిదిద్దుకుందాం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపిస్తే.. గుంటూరును ఘనంగా తీర్చిదిద్దుకునే గొప్ప అవకాశం మనకు లభిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. స్థానిక 34వ డివిజన్ పరిధిలోని కోబాల్ట్ పేట, దేవాపురం, బ్రాడీపేట సెకండ్ క్రాస్ రోడ్డు, ఫాతిమాపురం తదితర ప్రాంతాల్లో మంగళవారం మనతో మన రజినమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి జిల్లా కేంద్రాన్ని రోడ్లు, డ్రైనేజీ, ట్రాఫిక్ మేనేజిమెంట్, పార్కులు, ఇత సదుపాయాలతో స్మార్ట్ సిటీగా తయారుచేస్తామని చెప్పారు. అందుకోసం తొలి విడతగా రూ.2వేల కోట్లు కేటాయించేలా మేనిఫెస్టోలో ఇప్పటికే ప్రకటించామని పేర్కొన్నారు. మధ్య తరగతి వారి కోసం రూ.2వేల కోట్ల కార్పస్ ఫండ్‌తో ఎంఐజీ లే అవుట్లను పట్టణ ప్రాంతాల్లో దశల వారిగా నిర్మించి పంపిణీ చేస్తామని చెప్పారు. ఇల్లు లేని ప్రభుత్వ ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లోనే ఇళ్ల స్థలాలను 60 శాతం ఖర్చు తమ ప్రభుత్వమే భరిస్తూ పంపిణీ చేస్తుందని వెల్లడించారు. ఈ మేరకు ఇప్పటికే ఎన్నికల ప్రణాళిక ప్రకటించామన్నారు. ఏదైనా మాట ఇస్తే.. ఆ మాటను నిలబెట్టుకునే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లు తమ ప్రభుత్వం మరింత గొప్ప పాలన అందించబోతోందని చెప్పారు. ఎన్నికల సాకును అడ్డుపెట్టుకుని చంద్రబాబు.. పేదలకు వారి ఖాతాల్లో సంక్షేమ పథకాల డబ్బు జమకాకుండా అడ్డుకుంటున్నారని శాసనమండలి విప్ అప్పిరెడ్డి మండిపడ్డారు. కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ బూసి రాజలత, మాజీ కార్పొరేటర్ దేవానంద్, వైఎస్సార్ సీపీ నాయకులు గిరి రాము, రాయప్ప, భాగ్యరావు, గోపి, సైదా, వెంకటరత్నం, మేరుగ విజయ, ఉషారాణి, కిరణ్, సందీప్, ప్రదీప్, బూన్, జంగాల రాజు, మేకల నగేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పేదరికం లేని మంగళగిరి కోసం నారా లోకేష్‌కు ఓటేయండి

**మంగళగిరి పట్టణం 10, 11 వార్డులలో నారా లోకేష్ కుటుంబ సభ్యుల ప్రచారం**

**సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ ప్రయోజనం**






మంగళగిరి టౌన్, మేజర్‌న్యూస్: మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ఆలోచించి నారా లోకేష్‌కు ఓటేయాలని ఆయన కుటుంబ సభ్యులు పిలుపునిచ్చారు. మంగళగిరి పట్టణం 10,11 వార్డులలో మంగళవారం నారా లోకేష్ కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారా లోకేష్ అత్యధిక మేజార్టీతో గెలవాలని, కూడమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని వేడుకున్నారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కూటమి మేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. 13న జరిగే పోలింగ్ రోజు ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్‌ను, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళలు, ప్రజలు వీరికి అడుగడుగునా ఘన స్వాగతం పలికి హారతులిచ్చారు. ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపారు. భారీగా తరలి వచ్చిన ప్రజలతో రెండు వార్డులలో సందడి వాతావరణం నెలకొంది. 10వ వార్డులోని కుండల తయారి కేంద్రంలో కుండ తయారు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండు వార్డుల ప్రజలు తమ సమస్యలను వీరి దృష్టికి తీసుకురాగా నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మనవడు గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ నారా లోకేష్ ఐదేళ్లుగా కష్టపడుతూ నియోజకవర్గ ప్రజలకు దగ్గరయ్యారని పేర్కొన్నారు. మంగళగిరిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే నారా లోకేష్ లక్ష్యమని చెప్పారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు, నిరుద్యోగులకు మంచి మార్గాలు చూపిస్తారని, నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకువస్తారని అన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రజలకు మేలు చేయడం కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పాడ్డాయని తెలిపారు. కూటమి అధికారం చేపట్టడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు మెరుగుపడుతుందన్నారు. కూటమిని ప్రజలు ఆదరిస్తున్నారని, ఈఎన్నికల్లో కూటమికి విజయం తథ్యమన్నారు. ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు, భావితరాల బాగు కోసం టీడీపీకి ఓటువేయాలని కోరారు. నారా లోకేష్ భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

**సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ ప్రయోజనం**

టీడీపీ కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రతికుటుంబానికి ఉచితంగా మూడు సిలిండర్లు, తల్లికివందనం పేరుతో చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15వేలు, ప్రతి మహిళలకు నెలకు రూ. 15వందలు, నిరుద్యోగులకు ఉపాధి, భృతి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర ఉపయోగాలు ఉన్నట్లు చెప్పారు. చంద్రబాబు సీఎం అవగానే వీటిని అమలు చేస్తారని చెప్పారు. పింఛనుదారులకు నెలకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు, పక్షవాతం వంద శాతం ఉన్న వారికి రూ. 10 వేలు పింఛన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

**వైసీపీ ఐదేళ్ల పాలనలో విధ్వంసమే తప్ప అభివృద్ధి లేదు**

వైసీపీ ఐదేళ్ల పాలనలో విధ్వసంమే తప్ప అభివృద్ధి సంక్షేమం జాడ లేదని మండిపడ్డారు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తికాలేదన్నారు. పోలవరం, చింతలపూడి ప్రాజెక్టులను గాలికి వదిలేశారని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని సర్వనాశనం చేసి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేని రాష్ట్రంగా చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనుకబడిందన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే, సంతోషంగా ఉండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఒక్కటే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో గారపాటి లోకేశ్వరి, నందమూరి మాధవి మణి, గారపాటి శ్రీనివాస్, కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్, శారదా దుర్గాప్రసాద్, కవిత ప్రసాద్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గెలిచేది జీవీ, ఎగిరేది తెలుగుదేశం జెండానే: గోనుగుంట్ల లీలావతి

**లీలావతి సమక్షంలో టీడీపీలో చేరిన వినుకొండ మండల వైసీపీ నాయకుల**




వినుకొండ మేజర్ న్యూస్: ఎంతమంది ఎదురొచ్చినా ఈ ఎన్నికల్లో వినుకొండలో గెలిచేది తామే, ఎగిరేది తెలుగుదేశం జెండానే అని కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతి అన్నారు.అధికార వైకాపా అభ్యర్థి బొల్లా బ్రాహ్మనాయుడు తప్పుడు ప్రచారాలు,అబద్ధపు మాటలపై అప్రమత్తంగా ఉండి కూటమి శ్రేణులు మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాల్సిన తరుణమిదని స్పష్టం చేశారామె.గెలుపు కూటమిదే అనడానికి ఎన్నికల షెడ్యూల్‌కు ముందు నుంచి మొదలై ఇప్పటికీ అధికార పార్టీ నుంచి తెలుగుదేశంలోకి కొనసాగుతున్న వలసల్ని చూసినా అందరికీ అర్థమవుతుందని తెలిపారు.మంగళవారం వినుకొండ మండలం నడిగడ్డ నుంచి 15 కుటుంబాలు, నీలగంగారం నుంచి 5 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరాయి. వినుకొండ పార్టీ కార్యాలయంలో లీలావతి సమక్షంలో వారంతా తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.వారికి లీలావతి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు పోలింగ్‌కు మిగిలి ఉన్న ఈ 5 రోజులు విరామం లేకుండా శ్రమిస్తే జూన్ 4 న పెద్దఎత్తున సంబరాలు చేసుకుందామని ఈ సందర్భంగా అందరికీ ఆమె పిలుపునిచ్చారు.

## వైఎస్సార్సీపీలోకి టీడీపీ కుటుంబాలు



గురజాల, మేజర్‌న్యూస్: గురజాల మండలం పల్లెగుంత గ్రామం నుండి టీడీపీ పార్టీ నాయుకుల వైఖరితో విసుగు చెంది, సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, ఎమ్మెల్యే మహేష్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు నచ్చి సుమారు 10 కుటుంబాలు సీనియర్ నాయకులు కోమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), సర్పంచ్ వంకాయల పాటి మల్లయ్య ,వైస్ సర్పంచ్ ఢీ కొండ బాల ఆధ్వర్యంలో కాసు మహేష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వైసీపీలోకి చేరిన వారిలో జాస్తి శంకరయ్య, వంకాయల పాటి నాగేశ్వరావు, ధూళిపాళ్ళ వెంకటేశ్వర్లు, ముప్పాళ్ల ఆంజనే యులు, గోళ్ళ రామయ్య, తదితరులు పార్టీ కండువా వేసుకొని వైసీపీలో చేరడం జరిగింది.

## అభివృద్ధి కావాలంటే టిడిపి రావాలి:లీలావతి



వినుకొండ మేజర్‌న్యూస్: పట్టణంలోని 10వవార్డు నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు సతీమణి ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో జీవి ఆంజనేయులు గెలుపే ధ్యేయంగా సతీమణి లీలావతి విస్తృతస్థాయిలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామం లోని వాడ వాడల్లో తిరుగుతూ ప్రచారంలో పాల్గొని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె ప్రజలతో రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థిగా జీవి ఆంజనేయులు,ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలుకి ఇరువురికి రెండు ఓట్లను వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.

## వైఎస్సార్సీపీలో చేరిన టీడీపీ బీసీ నాయకుడు

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**



పెదకూరపాడు మేజర్‌న్యూస్: రాష్ట్రంలో బీసీలకు అన్ని రకాలుగా మేలు చేస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి.. ఆ వర్గాల్లో ఆదరణ రోజురోజుకీ పెరుగుతోంది. ఎంతోమంది బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారు టీడీపీని వీడి వైఎస్సార్సీపీలో చేరుతున్నారు. బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన మండల పార్టీ బీసీ కన్వీనర్, టీడీపీ నేత ఉప్పు వెంకటరాజు వైఎస్సార్సీపీలో చేరారు. పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీసీలు ఎప్పుడూ టీడీపీకి అండగా నిలిచారని.. కానీ ఇప్పుడు చంద్రబాబు.. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ సీఎం జగన్.. ఈ ఐదేళ్లలో బీసీలకు ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో మేలు చేశారన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు.

## ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అభివృద్ధి కి సహాకరించండి



ఈపూరు మేజర్‌న్యూస్:మండలంలోని అగ్నిగుండాల, ఊడిజర్ల,ఊడిజర్ల తండా, ఈపూరుగ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ,ప్రజలను ఉద్దేశించి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందాలన్నా,రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న మరల వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు.వారితో పాటు మండల,గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

APPSC Group -1 Prelims General Studies

# జనరల్ మెంటల్ ఎబిలిటీ

24. జయ, దుకాణదారురాలు, మొదట్లో 'ఎన్' పెన్నులు ఉండేవి. ఒక కస్టమర్ ఎన్ నుండి 10% పెన్నులను కొనుగోలు చేసాడు. తర్వాత మరొక కస్టమర్ మిగిలిన పెన్నులలో 20% కొనుగోలు చేసాడు. ఆ తర్వాత మరొక కస్టమర్ మిగిలిన పెన్నులలో 25% కొనుగోలు చేసాడు. చివరగా, జయ తన దుకాణంలో 270 పెన్నులు మిగిలాయి. ఆమె దుకాణంలో మొదట్లో ఎన్ని పెన్నులు ఉన్నాయి?
1. 600 2. 450
3. 700 4. 500

25. 100 ప్రశ్నలతో కూడిన ప్రాథమిక పరీక్ష రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహించబడినది. మాధురి ఆ పరీక్షలో పాల్గొని మరియు అందులోని అన్ని ప్రశ్నలను రాసింది. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు ఇవ్వబడుతుంది, తప్పు సమాధానానికి ఈ క్రింది విధంగా జరిమానా విధించబడుతుంది.
1. ఐదవ వంతు ప్రశ్నలకు 1/10 నెగెటివ్ మార్కులు ఉంటాయి.
2. పదో వంతు ప్రశ్నలకు 1/5 నెగెటివ్ మార్కులు ఉంటాయి.
3. మిగిలిన ప్రశ్నలకు 1/2 నెగెటివ్ మార్కులు ఉంటాయి.
అసలు ప్రయత్నించని ప్రశ్నలకు 0 మార్కులు ఉంటాయి. మాధురి సాధించిన గరిష్ట మరియు కనిష్ట మార్కులు వరుసగా ఎక్స్ మరియు వై అయితే అపుడు (ఎక్స్-వై)/17.375 విలువ :
1. 4 2. 6
3. 2 4. 8

26. ఒక తరగతి గదిలో ఒక ఉపాధ్యాయుడు సంఖ్యల కారకాల యొక్క ఉత్పత్తి, దాని అంకెల యొక్క కారకాంశాల మొత్తం, వంటి లక్షణం ఉన్న 2 అంకెల సంఖ్యలు ఎన్ని ఉనికిలో ఉన్నాయి అని అడిగారు. అపుడు అక్కడ ఉన్న విద్యార్థుల సమాధానం ఏమిటి?
1. 56 2. 63
3. 64 4. 72

27. కృష్ణ, సురేష్ మరియు రాఘవ కలిసి రూ. 15,000, రూ. 18,000 మరియు రూ. 20,000 ప్రారంభ పెట్టుబడులతో వ్యాపారం ప్రారంభించారు. ఒక సంవత్సరం తర్వాత కృష్ణ మరియు సురేష్ తమ పెట్టుబడులను వరుసగా రూ. 5,000 ఉపసంహరించుకున్నారు. మరో ఏడాది తర్వాత కృష్ణ, సురేష్ మరియు రాఘవ వరుసగా 20%, 25% మరియు 40% చొప్పున తమ పెట్టుబడులను పెంచుకున్నారు. రాఘవ తన అదనపు పనికోసం వారికి వచ్చిన మొత్తం లాభంలో 20% పొందుతాడు మరియు మిగిలిన లాభం వారి పెట్టుబడుల ప్రకారం పంపిణీ చేయబడుతుంది అని నిర్ణయించబడినది. 3 సంవత్సరాల తర్వాత, వారికి లభించిన మొత్తం లాభం రూ. 53,400. రాఘవ పొందిన అదనపు లాభం మినహాయించబడితే, కృష్ణ, సురేష్ మరియు రాఘవ యొక్క లాభాల షేర్ల నిష్పత్తిని కనుగొనండి.
1. 56:63:53 2. 53:63:56
3. 59:63:56 4. 69:63:59

28. జాన్ వద్ద ఉన్న పిగ్గీ బ్యాంకులో 25 పైసలు, 50 పైసలు మరియు 1 రూపాయి నాణేలు ఉన్నాయి. అందులో మొత్తం 220 నాణేలు ఉన్నాయి మరియు పిగ్గీ బ్యాంకులో ఉన్న మొత్తం రూ. 160. 25 పైసల నాణేలు కంటే 1 రూపాయి నాణేలు మూడురెట్లు ఎక్కువ ఉంటే, పిగ్గీ బ్యాంకులో ఉన్న 50 పైసల నాణేల సంఖ్య ఎంత?
1. 45 2. 40
3. 60 4. 80

29. శేఖర్ 3:2 నిష్పత్తిలో భాస్కర్‌కు 20 లీటర్ల పాలు మరియు నీరు కలిగిన ద్రవాన్ని పంపిణీ చేసాడు. భాస్కర్ అందులో నుండి 10 లీటర్లు తీసివేసి, దాని స్థానంలో స్వచ్ఛమైన పాలను కలిపి మరియు దానిని కార్తీక్‌కు అందించాడు మరియు కార్తీక్ ఈ విధానాన్ని పునరావృతం చేసి వరుణ్‌కు అందించాడు. వరుణ్ అందుకున్న ద్రావణంలో పాలు మరియు నీటి నిష్పత్తి ఎంత?
1. 3:2 2. 4:1
3. 7:3 4. 9:1

30. కొత్త సంవత్సరం పార్టీలో మొత్తం అతిథులలో 60% మంది మహిళలు. 80% మంది అతిథులు వివాహిత జంటలు (భార్యాభర్తల జంటగా ఉంటారు) మరియు మిగిలిన వారు అవివాహితులు అయితే, ఈ క్రింది వాంగ్మూలాలలో ఏవి సరైనవి?
1. పురుషులందరూ వివాహితులే
2. 30% కంటే ఎక్కువ మంది మహిళలు అవివాహితులు
దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :
1. 1 మాత్రమే
2. 2 మాత్రమే
3. 1 మరియు 2 రెండూ
4. 1 మరియు 2 రెండూ కాదు.

31. ఒక వంటగది యొక్క రాక్‌లో ఆరు పెట్టెలు ఒకదానిపై ఒకటి ఉంచబడతాయి. ఎరుపు పెట్టె నీలం పెట్టె పైన ఉంది. ఊదారంగు పెట్టె నలుపు మరియు ఆకుపచ్చ పెట్టెల మధ్య ఉంది. పసుపు పెట్టె ఎరుపు మరియు నలుపు పెట్టెల మధ్య ఉంది.




పెట్టెలు పై నుండి కిందికి 1 నుండి 6 వరకు లెక్కించబడితే, ఆకుపచ్చ మరియు ఎరుపు పెట్టె స్థానం మధ్య వ్యత్యాసం 'డి'. అయితే డి 3/2 విలువ ఎంత?
1. 4 2. 13.5
3. 0.5 4. 32

32. ఒక ఛాయాచిత్రంలో ఉన్న అబ్బాయిని చూపిస్తూ భార్గవ్ ఇలా అన్నాడు. ఎడమవైపు కూర్చున్న అబ్బాయి నా తమ్ముడి నానమ్మ ఒక్కగానొక్క కొడుకు భార్య కొడుకు. ఫోటోలో ఉన్న అబ్బాయికి మరియు భార్గవ్‌కి మధ్య సంబంధం ఏమిటి?
1. సోదరులు
2. మేనల్లుడు మరియు మామ
3. ఇద్దరూ దాయాదులు
4. తండ్రి సోదరులు.

33. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి :
1. అన్ని వైపులా సమానంగా ఉండే సమాంతర చతుర్భుజం రాంబస్ అవుతుంది.
2. అన్ని రాంబస్‌లు సమాంతర చతుర్భుజాలు, కానీ అన్నీ సమాంతర చతుర్భుజాలు రాంబస్‌లు కావు.
3. రాంబస్ చతురస్రంగా ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు కాని అన్ని చతురస్రాలు రాంబస్‌లు.
పైన ఇచ్చిన ప్రకటనలలో ఏవి సరైనవి?
1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. పైవన్నీ

34. వైర్లను బిగించడానికి ఒక ఎలక్ట్రికల్ లైన్‌మ్యాన్ 50 మీటర్ల ఎత్తు ఉన్న స్తంభంపైకి ఎక్కాలి. మొదటి నిమిషంలో 5 మీటర్లు పైకి ఎగబాకగా, తర్వాత నిమిషంలో 2 మీటర్ల మేర కిందకు జారిపోయాడు. అతను పోల్ పైకి చేరేవరకు అదే విధానాన్ని పునరావృతం చేసాడు. అయితే అతను 24వ నిమిషంలో ఎంత ఎత్తులో ఉంటాడు మరియు పోల్ పైకి చేరుకోవటానికి అతను ఎన్నిసార్లు పైకి వెళ్లాలి?
1. 41 మీటర్లు, 12
2. 39 మీటర్లు, 11
3. 36 మీటర్లు, 16
4. 42 మీటర్లు, 18

35. సందీప్ కొంత మొత్తాన్ని రిలయన్స్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడి పెట్టాడు. ఇది 5% పి.ఎ. సమ్మేళనం వడ్డీని (సంవత్సరానికి వడ్డీ కలిపే పద్ధతిలో) అందిస్తుంది మరియు ఆ మొత్తంలో 50%కి సమానమైన మొత్తాన్ని రిలయన్స్ జియోలో పెట్టుబడి పెట్టాడు. ఇది 10%పి.ఎ. సమ్మేళనం వడ్డీని (సంవత్సరానికి వడ్డీ కలిపే పద్ధతిలో) అందిస్తుంది. రెండు కంపెనీలకు పెట్టుబడి వ్యవధి 2 సంవత్సరాలు. ఆ రెండు కంపెనీల నుండి పొందిన మొత్తానికి మధ్య వ్యత్యాసం రూ. 6,965 అయితే, ఆ రెండు కంపెనీల్లో పెట్టుబడి పెట్టిన మొత్తాలకి మధ్య తేడా ఎంత?
1. రూ. 7,000 2. రూ. 8,400
3. రూ. 7,900 4. రూ. 6,600

36. కల్పన ప్రాజెక్టు రిపోర్టులో 40 పేజీలు ఉన్నాయి. ఒక్కో పంక్తిలో 80 అక్షరాలతో 75 లైన్లు ఉన్నాయి. ఒకవేళ పంక్తులు సంఖ్యను 70కి తగ్గించి, అక్షరాల సంఖ్య ఒక్కో పంక్తికి 95కి పెంచినపుడు, ఆ రిపోర్టు యొక్క పేజీల సంఖ్యలో వచ్చిన మార్పు సుమారుగా ఎంత?
1. -7.5% 2. -10%
3. -12% 4. -14%

37. ఒక పెయింటింగ్ పనికోసం ఎ,బి మరియు సిలను ఎంచుకున్నారు. ఎ మరియు బి కలిసి పని చేస్తే 12 రోజులలో పని చేయవచ్చు. బి మరియు సి అదే పనిని 8 రోజులలో చేయగలరు. ఎ మరియు సి లు 16 రోజులలో చేయగలరు. అలాంటపుడు పని పూర్తి చేయడానికి అందరూ కలిసి పని చేస్తే ఎంత కాలం పడుతుంది?
1. 3 7/13 రోజులు
2. 7 7/13 రోజులు 3. 3 7/12 రోజులు
4. 7 5/13 రోజులు

38. ENTRANCE అనే పదంలోని అన్ని అచ్చులు ఎప్పుడూ కలిసి రాసే విధంగా అక్షరాలు అమర్చబడ్డాయి. మరి ఇటువంటి పదం వ్రాయడానికి ఎన్ని మార్గాలు సాధ్యమవుతాయి?
1. 1080 2. 1440
3. 1384 4. 1526

39. 12 జూన్, 2024 బుధవారం అయితే 19 నవంబర్, 2024న వారంలో ఏ రోజు అవుతుంది?
1. బుధవారం 2. సోమవారం
3. గురువారం 4. మంగళవారం

40. ఉమేష్ ఒక బస్టాండ్‌లో వాయువ్య దిశలో నిలబడి ఉన్నాడు. అప్పుడు అతను 135 డిగ్రీల అపసవ్య దిశలో తిరుగుతాడు. ఆ తర్వాత అతను 45 డిగ్రీల అపసవ్యదిశలో తిరుగుతాడు. అతను చివరకు 90 డిగ్రీల సవ్యదిశలో తిరుగుతాడు. అతను ఇపుడు ఏ దిశలో ఉన్నాడు.
1. వాయువ్య 2. నైరుతి
3. ఈశాన్య 4. ఆగ్నేయ

41. 8.92×4.15×7.69×?=1565.67631 అయితే ? స్థానంలో వచ్చు విలువ ఎంత?
1. 6.18 2. 4.96
3. 4.84 4. 5.5

42. పవన్ 5 సబ్జెక్టులలో పరీక్షకు హాజరయ్యాడు. ప్రతి సబ్జెక్టుకు గరిష్ట మార్కులు ఒకే విధంగా ఉంటాయి. ఈ 5 సబ్జెక్టులలో అతని మార్కులు 4:5:6:7:8 నిష్పత్తిలో ఉన్నాయి మరియు మొత్తంగా అతను 60% స్కోర్ చేసాడు. అతను ఎన్ని సబ్జెక్టులలో గరిష్ట మార్కులలో 50% కంటే తక్కువ స్కోర్ చేసాడు?
1. 1 2. 2
3. 3 4. 4

43. 'కె' ప్రశ్నలు ఉన్న ఫారమ్-ఎని పూర్తి చేయడానికి మధుకు 2టి నిమిషాలు పడుతుంది మరియు కె/2 ప్రశ్నలు ఉన్న ఫారమ్-బి ని పూర్తి చేయడానికి 3టి నిమిషాలు పడుతుంది. మధు అన్ని ప్రశ్నలకు సమాధానమిస్తే, అతను ఫారమ్-ఎ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి తీసుకునే సగటు కంటే ఫారమ్-బి ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి సగటున ఎంత ఎక్కువ సమయం తీసుకుంటాడు?
1. 2టికె 2. 8 టి/కె
3. 4 టి/కె 4. టి/కె

44. ఒక ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ తన క్లాస్ రూమ్‌లో ఔషధ పదార్థం యొక్క అర్ధాయువు అంటే ఆ పదార్థం దానిలో సగం మాత్రమే అయ్యే సమయ వ్యవధి అని నిర్వచించారు. అడ్రినలిన్ ఔషధం యొక్క అర్ధాయువు 800 సంవత్సరాలు అయితే, 3200 సంవత్సరాల తర్వాత 1200 గ్రాముల అడ్రినలిన్ 'ఎక్స్' గ్రాములు అవుతుంది. క్రింది వాటిలో 'ఎక్స్' లోని అన్ని అంకెల మొత్తానికి సాధ్యమయ్యే విలువ ఏది?
1. 12 2. 28.5
3. 22.5 4. 37.5

45. చంద్ర గందరగోళంలో ఉన్న ఒక టైపిస్ట్. 600 నుండి 799 వరకు ఉన్న సంఖ్యలను టైప్ చేస్తున్నపుడు (రెండూ కలుపుకొని) అతను 6 టైప్ చేయాల్సిన చోట 8 అని టైప్ చేసాడు. అపుడు అతను 8 సంఖ్యను టైప్ చేసిన మొత్తం సంఖ్య :
1. 180 2. 230
3. 320 4. 300

46. ఈ క్రింది ఇవ్వబడిన శ్రేణిలో తప్పుగా ఉన్న అంకెను గుర్తించండి :
193, 140, 97, 62, 35, 16, 5
1. 62 2. 97
3. 140 4. 193

47. గణేష్ తన పొదుపు రూ. 1,26, 588లో 50% అయోధ్య ట్రస్ట్‌కి విరాళంగా ఇచ్చాడు మరియు మిగిలిన మొత్తాన్ని సంవత్సరానికి 10% చక్రవడ్డీకి, విడివిడిగా తన పిల్లలు కృష్ణ మరియు వేదల కోసం పెట్టుబడి పెట్టారు. 18 సంవత్సరాలు నిండిన తరువాత, వారు ఇద్దరు ఆ ఒకే మొత్తాన్ని అందుకుంటారు. కృష్ణ యొక్క వయస్సు 11 సంవత్సరాలు. అపుడు వేద కోసం తప్పనిసరిగా పెట్టుబడి పెట్టిన మొత్తం :
1. రూ. 28,204 2. రూ. 28,640
3. రూ. 26,840 4. రూ. 28,460

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)1 | 2)3 | 3)4 | 4)2 | 5)4 | 6)1 |
| 7)4 | 8)2 | 9)2 | 10)2 | 11)2 | 12)3 |
| 13)3 | 14)3 | 15)1 | 16)4 | 17)3 | 18)1 |
| 19)1 | 20)2 | 21)1 | 22)2 | 23)4 | 24)4 |
| 25)4 | 26)2 | 27)3 | 28)3 | 29)4 | 30)3 |
| 31)4 | 32)1 | 33)4 | 34)3 | 35)1 | 36)3 |
| 37)4 | 38)1 | 39)4 | 40)2 | 41)4 | 42)1 |
| 43)3 | 44)1 | 45)1 | 46)4 | 47)2 | |

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**1. జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది?**
ఎ. జనవరి 5 బి. ఫిబ్రవరి 28
సి. ఆగస్టు 23 డి. జూన్ 25

**2. 108వ ఇండియా సైన్స్ కాంగ్రెస్ ఎక్కడ జరిగింది?**
ఎ. నాగపూర్ బి. రాజస్థాన్
సి. గుజరాత్ డి. ఆంధ్రప్రదేశ్

**3. ఏ వాహన నౌక ద్వారా చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని విజయవంతంగా నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టారు?**
ఎ. జిఎస్ఎల్వి-ఎఫ్12
బి. పిఎస్ఎల్వి-సి54 సి. ఎల్విఎమ్3-ఎమ్4
డి. ఎస్ఎస్ఎల్వి-డి2

**4. చంద్రయాన్-3 మిషన్ డైరెక్టర్ ఎవరు పనిచేసారు?**
ఎ. పనన్ బి. మోహన్ కుమార్
సి. వీరముత్తు వేల్ డి. రవిసమీర్

**5. ఏ వాహన నౌక ద్వారా భారత్ తొలి సౌర పరిశీలన ఉపగ్రహం ఆదిత్య ఎల్-1ను నిర్ణీత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు?**
ఎ. పిఎస్ఎల్వి-సి54
బి. పిఎస్ఎల్వి-సి55 సి. పిఎస్ఎల్వి-సి56
డి. పిఎస్ఎల్వి-సి57

**6. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ ఉపగ్రహం జ్యూపిటర్ 3ని ప్రయోగించిన అంతరిక్ష సంస్థ ఏది?**
ఎ. నాసా బి. ఇస్రో
సి. ఇఎస్ఏ డి. స్పేస్-ఎక్స్

**7. ఏఐ ఆధారిత కామికేజ్ డ్రోన్‌ను ఎవరు రూపొందించారు?**
ఎ. ఐఐటి మద్రాసు బి. ఐఐటి కాన్పూర్
సి. ఐఐటి గౌహతి డి. ఐఐటి ముంబాయి

**8. దివ్యాంగుల కోసం స్వరాజ్ ఎబిలిటీ పేరుతో వెబ్ పోర్టల్‌ను అభివృద్ధి చేసింది?**
ఎ. ఐఐటి హైదరాబాద్ బి. ఐఐటి మద్రాసు
సి. ఐఐటి గౌహతి డి. ఐఐటి బొంబాయి

**9. నూర్-3 అనే ఉపగ్రహాన్ని ప్రయోగించింది?**
ఎ. ఇజ్రాయేల్ బి. సింగపూర్
సి. ఇరాక్ డి. చైనా

**10. ప్రపంచంలోనే మొదటిసారిగా మీథేన్ లిక్విడ్ స్పేస్ రాకెట్‌ను ప్రయోగించిన దేశం ఏది?**
ఎ. అమెరికా బి. రష్యా
సి. చైనా డి. జపాన్

**11. ప్రళయ్ క్షిపణిని అభివృద్ధి చేసిన సంస్థ?**
ఎ. ఇస్రో బి. బిడిఎల్
సి. డిఆర్‌డిఓ డి. హెచ్ఏఎల్

**12. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ ప్రకారం ఇండియా ర్యాంక్ ఎంత?**
ఎ. 25 బి. 40
సి. 30 డి. 50.

**13. వన్ వీక్-వన్ లాబ్ అనే ప్రోగ్రామ్‌ను ఎవరు నిర్వహించారు?**
1.సిఎస్ఐఆర్ బి. డిఆర్‌డిఓ
సి. నాసా డి. ఇస్రో

**14. ఫస్ట్ 3డి ప్రింటెడ్ పోస్ట్ ఆఫీస్ ఇండియాలో ఎక్కడ ప్రారంభించారు?**
ఎ. హైదరాబాద్ బి. బెంగుళూరు
సి. విజయవాడ డి. ఢిల్లీ




**15. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పోస్టాఫీస్ ఎక్కడ ఉంది?**
ఎ. జమ్మూ & కాశ్మీర్ బి. కజికిస్థాన్
సి. హిమాచల్ ప్రదేశ్ డి. జపాన్

**16. మానవ సహాయం లేకుండా అత్యంత పొడవైన మార్టిన్ నావిగేషన్ కోసం రికార్డు సృష్టించిన నాసా రోవర్ ఏది?**
ఎ. స్పిరిట్ బి. క్యూరియాసిటీ
సి. పర్‌జర్వెన్స్ డి. ఆపర్చ్యునిటీ

**17. భారతదేశంలోని ఏ కంపెనీ భూకంప హెచ్చరికల వ్యవస్థను అభివృద్ధి చేసింది?**
ఎ. ఎయిర్‌టెల్ బి.మెటా
సి. ఆపిల్ డి.గూగుల్

**18. భారతదేశంలో తొలిసారిగా డ్రైవర్ లేకుండా వాహనాలను నడిపే సాంకేతికతపై ప్రయోగాలు చేసింది?**
ఎ. ఐఐటి ఖరగ్‌పూర్ బి. ఐఐటి హైదరాబాద్
సి. ఐఐటి మద్రాసు డి. ఐఐటి గోరఖ్‌పూర్

**19. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా భారతదేశంలో క్రోమ్ బుక్‌లను తయారు చేయటానికి గూగుల్‌తో ఏ కంపెనీ సహకరిస్తున్నది?**
ఎ. గూగుల్ బి. లెనోవో
సి. డెల్ డి. హెచ్‌పి

**20. పిఎస్ఎల్వి సి-56 ద్వారా ఇస్రో అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన డిఎస్-సార్ శాటిలైట్ ఏ దేశానికి సంబంధించినది?**
ఎ. ఇండియా బి. రష్యా
సి. సింగపూర్ డి. ఫ్రాన్స్

**21. స్టార్ట్ (స్పేస్ & సైన్స్ & టెక్నాలజీ ఎవేర్‌నెస్ ట్రైనింగ్) అనే శిక్షణా కార్యక్రమాన్ని ఏ సంస్థ ప్రారంభించింది?**
ఎ. నాసా బి. ఇస్రో
సి. డిఆర్‌డిఓ డి. ప్రైవస్నీ

**22. భూమి చుట్టూ పరిభ్రమిస్తున్న చంద్రుని వంటి సహజ ఉపగ్రహంనకు ఏమని పేరు పెట్టారు?**
ఎ. 2022 ఎఫ్‌డబ్ల్యు 13
బి. 2023 ఎఫ్‌డబ్ల్యు 13
సి. 2024 ఎఫ్‌డబ్ల్యు 13
డి. 2021 ఎఫ్‌డబ్ల్యు 13

**23. చాట్ జిపిటి ఏ కంప్యూటర్ భాషలో పనిచేస్తుంది?**
ఎ. పైథాన్ బి. జావా
సి. సిబుబు డి. ఒరాకిల్

**24. మొట్టమొదటి అరబ్ యాత్రికురాలిగా ఇటీవల ఎవరు రికార్డు సృష్టించారు?**
ఎ. రమ్యా నాహ్ బర్నాని బి. సుల్తానా
సి. రజియాబేగం డి. హసీనా బేగం

**25. జెయుఐసిఇ (జ్యూస్) మిషన్ పూర్తి పేరు ఏమిటి?**
ఎ. జూపిటర్ ఐసీ మూన్స్ ఎక్స్‌ప్లోరర్
బి. జూపిటర్ ఇండెక్స్ ఎక్స్‌ప్లోరర్
సి. జూపిటర్ ఐసీ సన్స్ ఎక్స్‌ప్లోరర్
డి. జూపిటర్ ఎక్స్‌ప్లోరర్

**జవాబులు :**

1)సి, 2)ఎ, 3)సి, 4)బి, 5)డి, 6)డి, 7)బి, 8)ఎ, 9)బి, 10)సి, 11)సి, 12)బి, 13)ఎ, 14)బి, 15)సి, 16)సి, 17)డి, 18)బి, 19)డి, 20)సి, 21)బి, 22)బి, 23)ఎ, 24)ఎ, 25)ఎ

# విద్య, ఉద్యోగ సమాచారం




**JEE అడ్వాన్స్డ్ రిజిస్ట్రేషన్ ప్రారంభం..**

జేఈఈ మెయిన్ ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో దేశవ్యాప్తంగా 56 మంది 100 పర్సంటైల్ స్కోరు సాధించగా, వీరిలో 22 మంది తెలుగు విద్యార్థులే ఉండటంవిశేషం. జేఈఈ అడ్వాన్స్డ్ 2024 రిజిస్ట్రేషన్లు ప్రారంభ మయ్యాయి. జేఈఈ మెయిన్‌లో కటాఫ్ మార్కులు పొంది ఉత్తీర్ణత సాధించిన 2.50 లక్షల మంది అభ్యర్థులకి జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష రాసేందుకు అవకాశం ఉంటుంది.

ఈ పరీక్షకు ఏప్రిల్ 27వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 17 నుంచి 26 వరకు అడ్మిట్ కార్డులను అందుబాటులో ఉంచుతారు. మే 26న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్ -1 పరీక్ష, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ -2 పరీక్షలు నిర్వహిస్తారు. జేఈఈ అడ్వాన్స్డ్ 2024 ఫలితాలను జూన్ 9వ తేదీన విడుదల చేస్తారు.

**దరఖాస్తు విధానం:**

మొదట అభ్యర్థులు https://jeeadv.ac.in అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి. తరువాత రిజిస్ట్రేషన్ లింక్‌పై క్లిక్ చేయాలి. ఒక కొత్త విండో ఓపెన్ అవుతుంది. ఇచ్చిన ఫామ్‌లో మీ వివరాలను నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి.. మీ అప్లికేషన్‌ను సమర్పించాలి. తరువాత అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకోవాలి.

**తెలంగాణ ఇంటర్ మార్కుల మెమోలు విడుదల..**

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు ఏప్రిల్ 24 న విడుదలైనాయి. తెలంగాణ ఇంటర్ మార్కుల షార్ట్ మెమోలను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో 62 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రథమ సంవత్సరంలో 2.87 లక్షల మంది, ద్వితీయ సంవత్సరంలో 3.22 లక్షల మంది ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ నమోదు చేయడం ద్వారా షార్ట్ మెమో పొందొచ్చు.

**ఏపీ ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ ఫలితాలు విడుదల..**

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు విడుదలైనాయి. విద్యార్థుల మార్కుల జాబితాలు స్టడీ కేంద్రాల్లో తీసుకోవాలి. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలకు 32,581 మంది, ఇంటర్మీడియట్ పరీక్షలకు 73,550 మంది విద్యార్థులు హాజరవ్వగా 10వ తరగతిలో 18,185 మంది (55.81శాతం) మంది.. ఇంటర్‌లో 48,377 మంది (65.77శాతం) ఉత్తీర్ణత సాధించారు.

తెలంగాణ ఓపెన్ స్కూల్ 2023-24 విద్యా సంవత్సరానికి పరీక్షలు ఏప్రిల్ 25 నుంచి మే 2వ తేదీ వరకు జరుగుతాయి. ప్రాక్టికల్ పరీక్షలు మే 3 న ప్రారంభమై మే 10 వరకు జరుగుతాయి.

**ఏపీ సెట్ 2024 హాల్‌టికెట్లు ...**

ఏపీ సెట్-2024 హాల్ టికెట్లు విడుదలయ్యాయి. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ https://apset.net.in నుంచి ఈ-మెయిల్ ఐడీ లేదా మొబైల్ నెంబర్, పుట్టిన తేదీ నమోదు చేసి హాల్‌టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఏపీ సెట్ 2024 పరీక్షను ఏప్రిల్ 28వ తేదీన ఆంధ్ర యూనివర్సిటీ నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని కాలేజీలు, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ లెక్చరర్లుగా ఉద్యోగాలు పొందాలంటే ఏపీ సెట్ అర్హత తప్పనిసరి.

**ఏపీ సెట్ 2024 పరీక్ష విధానం :**

ఏపీ సెట్ పరీక్షను రెండు పేపర్లలో నిర్వహిస్తారు. పేపర్-1 జనరల్ స్టడీస్, టీచింగ్ అండ్ రీసెర్చ్ ఆప్టిట్యూడ్ అంశాలపై ప్రశ్నలుంటాయి. పేపర్- 2 లో సబ్జెక్ట్ స్పెషలైజేషన్‌లో ఉంటుంది.

సెట్ పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. ఒకటే రోజున పరీక్షను రెండు సెషన్లలో నిర్వహిస్తారు. పేపర్-1లో 50 ప్రశ్నలకు 100 మార్కుల,. పేపర్-2లో 100 ప్రశ్నలకు 200 మార్కులుంటాయి. ఏపీ సెట్ 2024 పరీక్ష వ్యవధి 3 గంటలు.

ఏపీలోని విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, తిరుపతి, కడప, కర్నూలు పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారు.

**ఏపీ 10వ తరగతి ఫలితాలు ...**

ఏపీ పదో తరగతి ఫలితాలు ఏప్రిల్ 22 విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 84.32 శాతం పాసయ్యారు. 2,803 పాఠశాలలు 100 శాతం, 17 స్కూళ్లలో సున్నా ఉత్తీర్ణత నమోదైంది. ఆకుల వెంకట నాగసాయి మనస్వి 600 మార్కులకు 599 మార్కులతో రికార్డ్ సృష్టించారు. సెకండ్ లాంగ్వేజ్‌లో 99 మార్కులు వచ్చాయి. మిగిలిన సబ్జెక్టుల్లో 100కి 100 మార్కులు వచ్చాయి.

**తెలంగాణలో 91.31శాతం ఉత్తీర్ణత**

తెలంగాణ పదో తరగతి ఫలితాలు ఏప్రిల్ 30న విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాల్లో 91.31శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 93.23 శాతం, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు.

**ఇకపై ఏడాదికి రెండుసార్లు 10, 12వ తరగతి పరీక్షలు..!**

సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు పరీక్షలను ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఈ విధానం అమలు చేయాలని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానానికి అనుగుణంగా సీబీఎస్ఈ పరీక్షల్లో మార్పులు తేవాలని ఇస్రో మాజీ చైర్మన్ కే కస్తూరి రంగన్ సారథ్యంలోని నేషనల్ కరికులం ఫ్రేమ్ వర్క్ ముసాయిదా కమిటీ సూచించింది.

## బీసీలు వైకాపాకు బుద్ధి చెప్పాలి

### బిసి సంఘాల నాయకులు



పిడుగురాళ్ళ, మేజర్‌న్యూస్: సైకిల్ గుర్తుపై ఓటు వేసి మెజారిటీతో గురజాల నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావును గెలిపించాలని పల్నాడు జిల్లా బీసీ నాయకుల సమావేశంలో నిర్ణయించారు. పిడుగురాళ్ల పట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ జిల్లా నాయకులు మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీసీ మేర సాధికారిక సంఘ నాయకులు రిటైర్డ్ ఎమ్మార్వో ధూళిపాల ఏసు బాబు తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పల్నాడులో ఉన్న అసెంబ్లీ 7 నియోజకవర్గాల అభ్యర్థులు, పార్లమెంట్ అభ్యర్థి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలును బీసీల పక్షాన నిలబడే తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అంశం మీద అన్ని నియోజకవర్గాలు తిరగడం జరుగుతుందని, గత ప్రభుత్వం మాకు రావలసిన రిజర్వేషన్లు 34 శాతం రావలసి వుంటే 10 శాతం తగ్గించి 24 శాతానికి పరిమితం చేశారని ఆరోపించారు. బీసీలపై దాడులు జరిగాయని, గత కాలంలో 300 మంది బీసీలపై దాడులు జరిగాయని , బీసీలు అంటే తెలుగుదేశం, తెలుగుదేశం అంటే బీసీలనీ, ఒకసారి మోసపోయిన బీసీలందరూ మరొకసారి మోసపోవద్దని మీడియా ముఖంగా వెల్లడించారు. తప్పనిసరిగా ప్రతి బీసీలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గురజాల నియోజకవర్గంలో యరపతినేని శ్రీనివాసరావు అనేక బీసీల కోసం సంఘ సంక్షేమ కార్యక్రమాలు తన సొంత నిధులతో చేశారని పత్రికా ముఖంగా తెలియజేశారు. కాబట్టి తప్పనిసరిగా ఎరపతినేని శ్రీనివాసరావును ఎమ్మెల్యేగా గెలిపించాలని, అదేవిధంగా పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయల్ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు పది కులాల బీసీ రాష్ట్ర, జిల్లా సంఘ నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి 21 కుటుంబాలు చేరిక




నూజెండ్ల మేజర్‌న్యూస్:మండలంలోని లింగముక్కపల్లి గ్రామం నుండి వైసీపీని వీడి టీడీపీలోకి 20కుటుంబాలు చేరిక వీరందరినీ వినుకొండ నియోజకవర్గ టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్డారామయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మీసాల మురళీకృష్ణ యాదవ్, మండల నాయకులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పిన్నెల్లి విస్తృత ప్రచారం



మాచర్ల ప్రతినిధి, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలో అంబేద్కర్ పార్క్ సెంటర్ నందు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విస్తృతంగా ప్రచార కార్యక్రమం చేపట్టారు. పార్క్ సెంటర్ నందు గల చిన్న, పెద్ద వ్యాపారస్తులు అందరిని పలకరించి వారికి పథకాలు, వాటి ఉపయోగాల గురించి వివరించారు. గతంలో వ్యాపారస్తులందరికీ ఎంతో మేలు చేశానని, మరల ఐదోసారి కూడా నన్ను గెలిపిస్తే అందరికీ ఎంతో మేలు చేస్తానని, చంద్రబాబు నాయుడు చెప్పే అబద్ధాలు నమ్మి మోసపోవద్దని, వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే అన్ని అందించే వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి జగన్ ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలి



రెంటచింతల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన భూ యాజ మాన్య హక్కు చట్టం-2022లోని పలు ప్రతి పాదనల దుష్పరిణామాలతో రాష్ట్ర రైతాంగం మొత్తం తీవ్ర భయాందోళనలకు గురవుతుందని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని తహశీల్దార్ కార్యాలయంలో తెదేపా నాయకులు రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. పలువురు మాట్లాడుతూ వీటికి సంబంధించి రోజు రోజుకి వెలుగులోకి వస్తున్న సమాచారంతో తాత ముత్తాతలు, తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా సంక్రమించిన, స్వార్జితమైన భూములు, భవనాలు, ఇతర ఆస్తులపై ప్రస్తుత యాజమాన్య హక్కులు అతి సులువుగా అన్యాక్రాం తం కానున్నాయన్న సమాచారం అన్ని వర్గాల రైతులను తీవ్ర కలవరానికి, అశాంతికి గురిచేసిందన్నారు. ముఖ్యంగా టైటిల్ రిజిస్ట్రేషన్, ల్యాండ్ అపిలేట్ అథారిటిల నియామక సూత్రాలు, వివాదాల రిజిస్టర్ నిర్వహణ, యాజమాన్య హక్కుల వివాదాల పరిష్కారంలో సివిల్ కోర్టుల పాత్రను పూర్తిగా తొలగించటం, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను యజమానుల కు అందించకపోవటం, హైకోర్టులోనే అంతిమ పరిష్కారానికి చూపిన మార్గంతో సగటు రైతుకి దూరం కానున్న న్యాయం, కోర్టుకు వెళ్లాలన్నా సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలన్న నియమం వంటి ప్రధాన అంశాలకు సంబంధించి ఈ చట్టంలోని ప్రతిపాదనలు తర తరాలుగా కొన సాగుతూ వస్తున్న యజమానుల ప్రయోజనాలకు పూర్తిగా నష్టం కలిగించేలా ఉన్నాయన్నారు. ఈ చట్టంలో ప్రతిపాదించిన వ్యవస్థాగత ఏర్పాట్లకు సంబంధించిన నియమాలు అధికార పార్టీ కనుసన్నల్లో నడుచుకునే అధికారులకు పూర్తి అధికారాలు సంక్రమింపచేసి, తద్వారా యాజ మాన్య హక్కులను అతి సులువుగా అన్యాక్రాంతం చేసే విధంగా ఉన్నాయన్నారు. ఈ చట్టం లోని ప్రతిపాదనలను నిశితంగా పరిశీలిస్తే భూములు, భవనాలు, ఇతర ఆస్తులు ప్రస్తుతం అనుభవంలో ఉన్న యజమానుల చేతుల్లో నుంచి వైసీపీ నేతల పరం చేసేందుకు కుట్ర జరిగినట్లుగా కనిపిస్తోందన్నారు. కేంద్ర నీతి ఆయోగ్ ప్రతిపాదనలకు పూర్తి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించటానికి పూనుకోవటం ఈ చట్టాన్ని రూపొందించటంలోని దురుద్దేశాన్ని ఎత్తిచూపుతోందని ఇది పూర్తిగా రైతాంగ వ్యతిరేక చట్టం కనుక ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో రైతు విభాగం అధ్యక్షుడు చేరెడ్డి కృష్ణారెడ్డి,ఇన్నారెడ్డి, బోడపాటి రామకృష్ణ, మూలి రాయపరెడ్డి, గుర్రం వెంకటరామి రెడ్డి, నరసింహారావు, సత్యనారాయణ రెడ్డి, సిల్వరాజు,దేగల ఎలీషా, జ్ఞానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ జంగా





పిడుగురాళ్ల,మేజర్‌న్యూస్: పట్టణంలోని గుంటూరు రోడ్డు సువర్చల సమేత శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి పిల్లుట్ల రోడ్డు వరకు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, యువనాయకులు యరపతినేని నిఖిల్, మాజీ జడ్పీటీసీ సభ్యులు జంగా కోటయ్య టిడిపి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు పూజలు నిర్వహించారు. తొలి ఏకాసం పార్టీ గెలుపు పై యరపతినేని శ్రీనివాసరావు కోసం రోడ్డుకు ఇరువైపులా వున్న వ్యాపార సంస్థలు, హాస్పిటల్స్ కు వెళ్లి ప్రజలకు అభివాదం చేస్తూ మే 13న జరుగు ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గురజాల నియోజకవర్గ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు,నరసరావుపేట ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ప్రజలందరిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ, మండలంలోని వివిధ హోదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 11వేల నిమ్మకాయలతో గుంటి ఆంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణ



వినుకొండ మేజర్ న్యూస్:-పట్టణంలోని కొండవద్ద వేంచేసి ఉన్న శ్రీ గుంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణానికి చెందిన సంపతి గాలెయ్య హనుమాన్ దీక్ష స్వామి శ్రీ గుంటి ఆంజనేయస్వామికి విశేష పూజలతో పాటు అలంకరణలు చేశారు. తెల్లవారుజామున నుంచే ఆలయ ప్రధాన అర్చకులు నారాయణం ఆనందచార్యులు స్వామివారికి పూజలు నిర్వహించి పాలు,నెయ్యి,తేనె,తోపాటు రకరకాల పండ్లతో స్వామివారి కి అభిషేకాలు చేశారు. అనంతరం 11వేల నిమ్మకాయలతో గుంటి ఆంజనేయస్వామి వారికి విశేష అలంకరణ చేసి తమలపాకులతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నిమ్మకాయల అలంకరణ చేసినటువంటి సంపతి గాలెయ్య స్వామి మాట్లాడుతూ మా ఇంటి ఇలవేల్పుగా భావించి కొలుచుకునే శ్రీ గుంటి ఆంజనేయస్వామి వారికి 11వేల నిమ్మకాయలతో అలంకరణ చేసి స్వామికి నైవేద్యం సమర్పించటం మా కుటుంబం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కోరిన కోర్కెలు తీర్చే గుంటి ఆంజనేయస్వామి వారి దీక్ష పూనుకోని పూజ కార్యక్రమాలు నిర్వహించుకోవటం ఆనందంగా ఉందన్నారు,ఈ పూజ కార్యక్రమం అనంతరం శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో 200 మంది హను మాన్ దీక్ష స్వాములకు చద్ది ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సాయంత్రం చిన్నారులతో కోలాటం,భారీ ఎత్తున ఆంజనేయస్వామి భజన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు లతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దర్శన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# బ్యాలెట్ ఓటు వినియోగించుకున్న ఎస్పీ తదితర సిబ్బంది



పల్నాడు క్రైమ్ మేజర్‌న్యూస్: పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపిఎస్ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈరోజు అనగా 07.5.2024వ తేదీ నాడు పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఓటు హక్కును నరసరావుపేట లోని ఎస్ ఎస్ ఎన్ కాలేజీలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నందు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భముగా ఉద్యోగ నిర్వహణలో ఉన్న ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలక్షన్ కమిషన్ వారి యొక్క ఉత్తర్వుల మేరకు ప్రతి ఒక్కరు వారి వారి యొక్క అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియ చేసినారు.

# అకాల వర్షం, ఈదురు గాలులతో నేలకొరిగిన అరటితోట

## రైతులకు అపార నష్టం



రెంటచింతల మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతలలో అరటి రైతులు 8 ఎకరాలు అరటి తోట నేలకొరిగి రైతన్నలకు కన్నీరు మిగిల్చింది.రైతులు పులి గంగిరెడ్డి, పులి కోటిరెడ్డి లకు చెందిన అరటి తోటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఆరుగాలం పడిన కష్టానికి చేతికి వచ్చిన అరటి పంటలు గాలి, వానకు నేలకొరగటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అప్పులు చేసి పంటను సాగు చేశామని రైతులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అరటి పంటలకు సాగు చేయడానికి దాదాపు ఒక ఎకరానికి 1,50,000 రూపాయలు పెట్టుబడి పెట్టామని తీరా పంట చేతికొచ్చే సరికి అకాల వర్షం,ఈదురు గాలుల బీభత్సానికి అరటి పంట ఇలా నేలపాలు కావడం చాలా బాధగా ఉందని రైతులు తమ ఆవేదనని వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు నష్ట పరిహారం అందించి న్యాయం చేయాలని రైతులు కోరారు.

# తెలుగు దేశంలోకి భారీ వలసలు

ఈపూరు మేజర్ న్యూస్:మండలంలోని కొండాయిపాలెం గ్రామం నుండి వైసీపీ ని వీడి టీడీపీ లోకి దాదాపు 20 కుటుంబాలు చేరినారు.వీరందరినీ వినుకొండ నియోజకవర్గ టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరిన అందరికీ అభినందనలు తెలియజేశారు.వారికి ఎప్పటికీ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# తోటి ఉద్యోగస్తులకు అండగా నిలిచిన హొంగార్డులు







పల్నాడు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్: అనారోగ్యంతో మరణించిన హొంగార్డుల కుటుంబాలకు అండగా నిలిచిన హొంగార్డులను అభినందించిన పల్నాడు జిల్లా ఎస్పీ శ్బిందు మాధవ్ ఐపిఎస్ తోటి సహోద్యోగల కుటుంబాలకు సహాయం చేయడానికి మరణించిన హొంగార్డుకి ఒక్కరోజు వేతనం చొప్పున ముగ్గురికి మూడు రోజుల వేతనాన్ని అందించిన పల్నాడు జిల్లా హొంగార్డులు. అభినందించిన ఎస్పి. నరసరావుపేట ఫైర్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ 04.07.2023 న ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించిన హొమ్ గార్డు వై మాధవరావు గారి(%ఎ+% 1282) కుటుంబానికి హొమ్ గార్డులు అందరూ ఒక రోజు వేతనం రూ. 5,00,000/- సాయం చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ. 5,00,000/- చెక్కును జిల్లా ఎస్.పి బిందు మాధవ్ ఐపిఎస్ చేతుల మీదుగా మాధవరావు భార్య అయిన వై లక్ష్మి ప్రసన్న కు అందచేశారు. దుర్గి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ 31.8.2023 న అనారోగ్యంతో మరణించిన హొంగార్డు ఎన్ రంగారావు (%ఎన్ర%1299)గారి కుటుంబానికి హొమ్ గార్డులు అందరూ ఒక రోజు వేతనం రూ. 5,00,000/- సాయం చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ. 5,00,000/- చెక్కును జిల్లా ఎస్.పి శ్రీ బిందు మాధవ్ ఐపిఎస్ చేతుల మీదుగా ఎన్ రంగారావు భార్య అయిన గాయత్రి కు అందచేశారు. వినుకొండ టౌన్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ 19.8.2023 న రోడ్డు ప్రమాదంలో మరణించిన డి కోదానయ్య (హెచ్ జి 370)గారి కుటుంబానికి హొమ్‌గార్డులు అందరూ ఒక రోజు వేతనం రూ. 5,00,000/- సాయం చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ. 5,00,000/- చెక్కును జిల్లా ఎస్.పి బిందు మాధవ్ ఐపిఎస్ చేతుల మీదుగా కోదానయ్య కుమారుడు అయిన మస్తాన్ వలికి అందజేశారు. సాటి హొమ్ గార్డులకు కు సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన హొమ్ గార్డులను జిల్లా ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ,ఆర్.ఐ సాదినేని కృష్ణ పాల్గొన్నారు.

# కూటమి గెలుపుతోనే అభివృద్ధి: పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండ్లూరి వీరయ్య





నూజెండ్ల మేజర్‌న్యూస్: కూటమి పార్టీల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని ఎన్నికల్లో టిడిపి-బిజెపి-జనసేన పార్టీల అభ్యర్థులను ఓటేసి గెలిపించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. మద్యపానం నిషేధం చేసిన తర్వాతే ఓటు అడగడానికి మీ దగ్గరికి వస్తానని చెప్పి మద్యం వ్యాపారిగా తయారైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన దుయ్యబట్టారు. బీజేపీ-టీడీపీ-జనసేన కూటమి తరపున పోటీచేస్తున్న వినుకొండ అసెంబ్లీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు విజయాన్ని కాంక్షిస్తూ వినుకొండ బీజేపీ కార్యకర్తలు నూజండ్ల మండలంలోని కంభంపాడు, తలార్లపల్లె, ములకలూరు గ్రామాల్లో నివసిస్తున్న బ్రాహ్మణ, ఆర్యవైశ్యులను గడప గడపకు వెళ్లి కలిసి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి కూటమి అభ్యర్థులు ఇరువురిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొరడమైనది.

ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండ్లూరి వీరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు గట్టుపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యుడు యాదాల అనీల్ కుమార్, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు జడ్డా లక్ష్మీనారాయణ, నూజండ్ల మండలాధ్యక్షుడు పగడాల లక్ష్మీనారాయణ, ఈపూరు మండలాధ్యక్షుడు వేమా ఏడుకొండలు, బొల్లాపల్లి మండలాధ్యక్షుడు శ్రీను నాయక్, స్థానిక బీజేపీ, టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జంగా





పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని గుంటూరు రోడ్డు సువర్చల సమేత శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి పిల్లుట్ల రోడ్డు వరకు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, యువనాయకులు యరపతినేని నిఖిల్, మాజీ జడ్పీటీసీ సభ్యులు జంగా కోటయ్య టిడిపి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు పూజలు నిర్వహించారు. కోసం రోడ్డుకు ఇరువైపులా వున్న వ్యాపార సంస్థలు, హాస్పిటల్స్ కు వెళ్లి ప్రజలకు అభివాదం చేస్తూ మే 13న జరుగు ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గురజాల నియోజకవర్గ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు,నరసరావుపేట ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ప్రజలందరిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ, మండలంలోని వివిధ హోదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బట్టబయలైన టీడీపీ మోసం

## సొంతగూటికి చేరిన క్రోసూరు వాసులు




పెదకూరపాడు మేజర్ న్యూస్:నియోజకవర్గంలో ఓటమి ఖాయంగా కనిపిస్తుండడంతో టీడీపీ ప్రలోభాల పర్వానికి తెర లేపింది. వైసీపీలో ఉన్న కార్యకర్తలను మభ్యపెట్టి పార్టీలో చేర్చుకుంటోంది. కానీ ఆ మోసాలు బయటపడడంతో వెళ్లినవాళ్లు మళ్లీ అదే స్పీడ్ తో సొంతపార్టీలోకి తిరిగి వస్తున్నారు. క్రోసూరుకు చెందిన విప్పర్ల శ్రీను, విప్పర్ల చిట్టిబాబు, షేక్ యాసిన్ లు గతంలో వైసీపీలో ఉన్నారు. ఇటీవల టీడీపీ నేతల ప్రలోభాలకు లొంగి ఆ పార్టీలో చేరారు. కానీ అక్కడి పరిస్థితులు తట్టుకోలేక.. అవమానాలు భరించలేక మళ్లీ తిరిగి సొంత గూటికి చేరారు. వీరు ఎమ్మెల్యే శ్రీ నంబూరు శంకరరావు సమక్షంలో తిరిగి వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. టీడీపీ ప్లోభాలకు ఎవరూ లొంగవద్దని సూచించారు. ఓటమి భయంతోనే టీడీపీ నేతలు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి బాబుతోనే సాధ్యం: యాగంటి




మాచర్ల ప్రతినిధి మేజర్, న్యూస్: పట్టణంలోని మూడో వార్డు, 81, 82 బూత్ లో టిడిపి నాయకుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు మేలు చేసేది టిడిపి పార్టీ అని, చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు బ్రహ్మాండంగా ఉన్నాయని, రాష్ట్రం బాగుపడాలన్న, అభివృద్ధి చెందాలన్నా చంద్ర బాబు నాయుడు తోనే సాధ్యం అని, నియోజకవర్గంలో ఎలాంటి దురాశ లేకుండా ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతో వచ్చిన నాయకుడు జూల కంటి బ్రహ్మానంద రెడ్డి అని, మచ్చలేని నాయకుడు మన పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అని మనం టిడిపికి ఓటు వేసి వారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ రావు, జానీ, పిచ్చయ్య, మాచర్ల ఏసోబు, తిక్క కొండలు, ఓటు కోటేశ్వరావు, ప్రసాద్ రావు, కోమటి వీరు, భవాని బాయ్ పల్నాడు తెలుగు యువత ఉపాధ్యక్షులు పిన్నంశెట్టి కృష్ణ,జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రోజు రోజుకి పెరుగుతున్న టిడిపికి వలసలు



నరసరావుపేట మేజర్ న్యూస్: నరసరావుపేట నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద బాబు కి పెరుగుతున్న ఆదరణ చూసి గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డికి బీపీ పెంచేస్తున్నాయి. వరుసగా చేరికలతో నరసరావుపేట రాజకీయాల్లో హీటు పెంచుతున్నారు.తాజాగా రొంపిచర్ల మండలం కర్లకుంట గ్రామానికి చెందిన వడ్లమూడి కిషోర్ ఆధ్వర్యంలో దాదాపు 70 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.అందరికీ చదలవాడ అరవింద బాబు కండువాలు కప్పి ఆహ్వానించారు.గోపిరెడ్డి నియంతృత్వ పోకడలు,అస్తవ్యవస్థ విధానాల కారణంగానే పార్టీని వీడుతున్నట్లు నేతలు



చెబుతున్నారు.దశాబ్ద కాలంగా పార్టీనే నమ్ముకుని ఉన్నవారిని సైతం గోపిరెడ్డి రోడ్డున పడేశాడని ధ్వజమెత్తారు.నమ్మి వచ్చిన కార్యకర్తలను అక్కున చేర్చుకున్నపుడే వారికి ప్రజాస్వామ్యంపై నమ్మకం కలుగుతుందని చదలవాడ పేర్కొన్నారు.ప్రతి ఒక్క కార్యకర్తనీ ఆదుకుంటానని,అండగా ఉంటానని చదలవాడ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సమీపిస్తున్న కారంపూడిలో ప్రచారం నిర్వహించని నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థులు లావు. శ్రీకృష్ణదేవరాయలు, అనిల్ కుమార్ యాదవ్

కారంపూడి మేజర్ న్యూస్: మరో నాలుగు రోజుల్లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రచారాల గడువు ముగుస్తున్నప్పటికి కారంపూడి మండలంలో ముఖ్యంగా కారంపూడి పట్టణంలో వైసీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి లావు. శ్రీకృష్ణదేవరాయలు కారంపూడిలో ఒక్కరోజు కూడా ప్రచారం నిర్వహించకపోవడం ఆశ్చర్యకరం. మండలంలో ఒకటి రెండు గ్రామాలలో టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి ఒక్కసారి ప్రచారం చేసినప్పటికి వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కనీసం ఒక్కసారి కూడా కారంపూడి వైపు కన్నెత్తి చూడలేదు. దీనితో ఇరు పార్టీ అభ్యర్థులకు కారంపూడి ప్రజల ఓట్లు అవసరం లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరోపక్క ఎమ్మెల్యే అభ్యర్థులు వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి, టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి జూలకంటి. బ్రహ్మానందరెడ్డి నియోజకవర్గంలో కారంపూడి మండలంలో



విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోపక్క టీడీపీ వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా కుటుంబసభ్యులు సైతం జోరుగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటినుంచి వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి కనీసం ఒక్కసారైన కారంపూడి ప్రజలకు అయన మొహం చూపించకపోవడం కారంపూడి ప్రజలకు ఆశ్చర్యన్ని కలిగిస్తుంది. మరో పక్క టీడీపీ అభ్యర్థి కారంపూడిలోని వినుకొండ రోడ్డు నందు గల గంగమ్మ గుడిలో పార్టీలో చేరికల నేపథ్యంలో ఒక్కసారి పాల్గొని రూరల్ మండలంలో ఒకటి రెండు గ్రామాలలో ప్రచారం చేశారే తప్ప సుమారు 12వేల ఓట్లు ఉన్న కారంపూడి పట్టణంలో ఇరు పార్టీల అభ్యర్థులు ఒక్కసారి కూడా ప్రచార కార్యక్రమం నిర్వహించకపోవడంతో ఇరు పార్టీ పార్లమెంట్ అభ్యర్థులకు కారంపూడి ఓట్లు అవసరం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# జగన్‌కు ఓటమి తప్పదు పెన్షన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

నరసరావుపేట మేజర్ న్యూస్: ఉద్యోగులకు ఒకటో తేదీన పెన్షన్లు లేవు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లూ లేవు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఇంకా భరించేందుకు సిద్ధంగా లేమని, తన్ని తరిమేయకుంటే ఉద్యోగులు, పెన్షనర్లు బతికి బట్ట కట్టడం కష్టమని అఖిలభారత పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షుడు జి.పూర్ణచంద్రరావు పేర్కొన్నారు.ఈ మేరకు నరసరావుపేట ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవింద బాబు చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరించారు.ఎన్డీఏ కూటమికి బేషరతుగా మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

ఐదు సంవత్స రాలుగా జగన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దగా,దుర్మార్గాలను ఎండగట్టడమే ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని గెలిపించండి..జగన్ రెడ్డి అరాచకాన్ని చిత్తు చిత్తుగా ఓడించండి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు,సామాన్య పౌరుల నడ్డి విరిచిన జగన్ రెడ్డిని ఇంకా భరించేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు.వారంలో సీపీఎస్ రద్దు హామీని రద్దు చేసి తొలి రోజునే దగా చేశాడు.ఉద్యోగులు ఉపాధ్యా యులు పెన్షనర్లకు చెల్లించవలసిన పీఆర్సీ, డీఏ,జీపీఎఫ్, మెడికల్ బిల్లుల విషయంలోనూ దగా



చేస్తున్నాడన్నారు. దాదాపు రూ.30 వేల కోట్ల బకాయిలు పెట్టారు. రూ.12.50 లక్షల కోట్ల అప్పులు తెచ్చిన జగన్ రెడ్డి ఆ సొమ్మంతా ఏం చేశాడో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ప్రతి కుటుంబంపై రూ.8 లక్షలకు పైగా అప్పులు పెట్టిన జగన్ రెడ్డి ఏం ఉద్ధరించినట్లు అని నిలదీశారు.పరిశ్రమల్లేవు,పెట్టుబడులు లేవు, ఉద్యోగాలు లేవు.ఇసుక దోపిడీతో భవన నిర్మాణ రంగాన్ని భ్రష్టు పట్టించారు.ధరలు పెంచి, పన్నులు పెంచి,చార్జీల మోతతో ప్రజల నడ్డి విరిచిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు.జగన్ రెడ్డిని మరోసారి నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని,కూటమిని గెలపించుకుంటామని ఛాలెంజ్ చేశారు.నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థిగా చదలవాడ అరవింద బాబును గెలిపించుకుంటామన్నారు. రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు గురవయ్య మాట్లాడుతూ బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాలకు చంద్రబాబు సబ్ ప్లాన్ నిధులు వినియోగించి అండగా నిలిచారు.జగన్ రెడ్డి వచ్చాక వారి నిధులన్నీ దారి మళ్లించి దగా చేశాడన్నారు.అంబేద్కర్ విదేశీ విద్య పథకం సహా 27 దళిత పథకాలు రద్దు చేసిన జగన్ రెడ్డిని దళితులు ఓడించాలన్నారు.ఒక్క దళితుడు జగన్ రెడ్డికి ఓటు వేసినా.. దళిత సమాజాన్ని నిర్వీర్యం చేసేందుకు మద్దతు పలికినట్లేనన్నారు.దళితులంతా ఏకమై జగన్ రెడ్డిని ఓడించి వైసిపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు విజ్డమ్ చౌదరి మాట్లాడుతూ..ప్రశ్నించే ఉద్యోగులపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేసిన జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఓటు అనే ఆయుధంతో జగన్ రెడ్డి అరాచక పాలనకు బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ యన్ జిఓ సంఘం మాజీ అధ్యక్షుడు జి పూర్ణచంద్రరావు, గురవయ్య,ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం మాజీ అధ్యక్షుడు, విజ్డమ్ చౌదరి, ఆంధ్రప్రదేశ్ యన్ జి ఓ సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ యన్ జి ఓ సంఘం మాజీ అధ్యక్షుడు నాగరాజు,మాజీ ఉపాధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ యన్ జి ఓ సంఘం,మాజీ ఉపాధ్యక్షుడు అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితర ఫింఛన్ దారుల నాయకులు పాల్గొన్నారు.